https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com    RNI. NO. APTEL/2008/26737

# డీకే సారథ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 18 సంచిక : 2 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | గురువారం, సెప్టెంబర్,24, 2026 | పేజీలు : 8 వెల : రూ.1/-




# ఇకపై ఇంటికే మీసేవ సేవలు..

## డోర్ డెలివరీ సర్వీసులను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,సెప్టెంబర్,23:**ప్రజా పాలనను పౌరులకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రజలు మీసేవ కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రభుత్వ సేవలను నేరుగా ఇంటి వద్దకే అందించే 'మీసేవ డోర్ డెలివరీ' సదుపాయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ నూతన విధానం ద్వారా పౌరులు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి గానీ, అధికారిక మీసేవ పోర్టల్ ద్వారా గానీ తమకు అనుకూలమైన సమయానికి స్లాట్ బుక్ చేసుకునే సదుపాయం కల్పించారు. స్లాట్ బుక్ చేసుకున్న సమయానికి మీసేవ ఎగ్జిక్యూటివ్‌లు నేరుగా దరఖాస్తుదారుల ఇంటికే చేరుకుని, సంబంధిత దరఖాస్తులను స్వీకరించి ప్రాసెస్ చేస్తారు. ఈ డోర్ డెలివరీ ద్వారా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస సర్టిఫికెట్లతో పాటు రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన ఈసీ (ఎన్‌కంబరెన్స్) కాపీలు, ఐజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్లు, పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ ధ్రువీకరణ సేవలు ప్రజలకు గడప వద్దే సులభంగా అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలను వేగవంతంగా, సమర్థవంతంగా అందించేందుకు ఇప్పటికే మొదటి విడతలో 70 మందికి పైగా మీసేవ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తొలి దశలో భాగంగా హైదరాబాద్‌లోని ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టును పైలట్ ప్రాతిపదికన అమలు చేస్తున్నామని, అక్కడ వచ్చే స్పందన, అనుభవాలను పరిశీలించిన అనంతరం త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాలకు మీసేవ డోర్ డెలివరీ సేవలను విస్తరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డి నీకు నెల రోజుల గడువిస్తున్నా..

## రిమ్స్ ఘటనపై కవిత హెచ్చరిక



**హైదరాబాద్,సెప్టెంబర్,23:**ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఆదిలాబాద్ రిమ్స్ లో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్, ఏసీ పేలి ఐదుగురు చిన్నారులు మరణించారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఆదిలాబాద్ సురక్ష చిల్డ్రన్ హాస్పిటల్?లో చికిత్స పొందుతున్న రిమ్స్ ఎస్ఎన్ సీయూ అగ్ని ప్రమాద ప్రమాద బాధిత శిశువుల తల్లిదండ్రులను ఇవాళ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె.. ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానన్న ముఖ్యమంత్రి... మీరు దత్తత తీసుకున్న జిల్లాలో ఐదు మంది పసి పిల్లలు చనిపోతే వచ్చి చూసేందుకు తీరక లేదా? అని ప్రశ్నించారు. ఫుట్ బాల్ ఆడేందుకు, విదేశాల్లో తిరిగేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం ఉంటోంది కానీ మైనార్టీ, ఆదివాసీ పిల్లలు చనిపోతే చూసే టైమ్ కూడా లేదా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక నెల సమయం ఇస్తున్నామని ఆలోపు పెండింగ్?లో ఉన్న హెల్త్ బిల్స్ రిలీజ్ చేయాలని, ఆదివాసీ గూడెలకు రోడ్లు వేయాలని కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు వచ్చాయో లెక్కలు అన్నీ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాము విధించిన గడువు లోపు ఆసుపత్రికి నిధులు విడుదల కాకపోయినా, రోడ్లు బాగుచేయలేకపోయినా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ఆదివాసీలందరితో ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు. తాము ఆశామాషీగా వచ్చి చూసి వెళ్లే టూరిస్ట్ పార్టీ కాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సగం మంది స్టాఫ్, డాక్టర్లు, శానిటేషన్ సిబ్బంది కూడా లేరని కనీసం చీపుర్లు, ఫినాయిల్, దూది, మందులు కొనుగోలు చేయడానికి కూడా మెయింటెనెన్స్ బడ్జెట్ లేదన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.500 కోట్లు ఉన్నాయంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేన్నారు. ఏసీ పేలి ఇంత ఘోరం జరిగింది. కానీ ఈ ఆసుపత్రిలో 150 ఏసీలు ఉంటే ఒక్క మెకానిక్ కూడా లేరని మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఈ ఆసుపత్రికి రావాలని డిమాండ్ చేశారు.


# రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది

**- జూరాల నీటి విడుదలపై కేటీఆర్-జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం-పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్-రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య**



**హైదరాబాద్,సెప్టెంబర్,23:**జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం, తెలంగాణ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఈ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టించడమే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

# ఎన్నికల సంఘంపై ప్రియాంక, రాహుల్, ఖర్గే ఘాటు వ్యాఖ్యలు




ఢిల్లీ, సెప్టెంబర్ 23: ఎన్నికల నిష్పాక్షికతపై రాజకీయ రచ్చ పీక్ స్టేజ్‌కి చేరింది. తాజాగా ఓ ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ప్రచురించిన కథనం ఆధారంగా కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్నికల సంఘం మీద తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. జుజ× పనితీరుపై మండిపడుతున్నారు. కేరళలోని మలప్పురం జిల్లా నిలంబూరులో మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఎన్నికలు పారదర్శకంగా జరగకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమే లేదని, ఎన్నికల్లో అక్రమాలు జరగడానికి ఎన్నికల సంఘం సహకరిస్తే అది ప్రజాస్వామ్యంపై జరిగే తీవ్రమైన దాడి అని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్లకు ఈ అక్రమాల గురించి తెలిసి కూడా అనుమతిస్తుంటే, అది తీవ్రమైన 'దేశద్రోహ చర్య' క్రిందికే వస్తుందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఓటు చోరీ అనేది భారత ప్రజలకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరిగే నేరమని కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గే అన్నారు. ఈ ప్రక్రియలో భాగస్వాములవుతున్న అధికారులు రాజ్యాంగ వ్యతిరేక పనులకు దూరంగా ఉండాలని, భవిష్యత్తులో బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# కేంద్ర ఎన్నికల సంఘంలో విభేదాలు? క్లారిటీ ఇచ్చిన అధికారులు..!

## 'సర్' సహా అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగానే తీసుకున్నామన్న ఈసీ




**న్యూఢిల్లీ,సెప్టెంబర్,23:**ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సహా ఎన్నికల సంఘం తీసుకున్న అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పలు నిర్ణయాలపై రికార్డులో అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై తమ అభిప్రాయాలను మాత్రమే వెల్లడించారని, వాటిని కమిషన్ పరిశీలించిందని పేర్కొంది. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొంది. తమకు సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం, ఓటర్ల పేర్ల చేర్పు, తొలగింపు వంటి అంశాలపై వారు అభ్యంతరాలు తెలిపినట్లు కథనం పేర్కొంది. ఎన్నికల సంఘం మాత్రం ఈవాదనలను ఖండించింది. ఈసీ వర్గాలప్రకారం.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదంతోనే నిర్ణయాలు తీసుకున్నా రు. కమిషన్‌తీసుకున్న నిర్ణయాలపై ముగ్గురి సంతకాలు ఉంటాయని తెలిపి ంది. కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలు ఉంటే మెజారిటీ నిర్ణయం అమల్లోకి వస్తుందని నిబంధనలు చెబుతున్నాయి. అయితే 'సర్' సహా అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈసీ వివరణ ప్రాధాన్యం సంతరించుకుంది. 'సర్' వల్ల కొందరి ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యే అవకాశం ఉందంటూ ప్రతిపక్ష నేతలు గతంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితా కచ్చితత్వం, సమగ్రతను నిర్ధారించేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ చెబుతోంది.

# నిమజ్జనానికి తరలివస్తున్న వినాయక విగ్రహాలు.. ట్యాంక్‌బండ్ వద్ద ట్రాఫిక్ జామ్



హైదరాబాద్, సెప్టెంబర్ 23: నగరంలోని ట్యాంక్‌బండ్ పరిసరాల్లో వినాయక నిమజ్జనాల సందడి కొనసాగుతోంది. నవరాత్రులు పూర్తవడంతో నిమజ్జనానికి వినాయక విగ్రహాలు తరలివస్తున్నాయి. గణనాథుని నామస్మరణతో ట్యాంక్‌బండ్ పరిసరాలు మారుమోగుతున్నాయి. వినాయక విగ్రహాల నిమజ్జనాల నేపథ్యంలో ట్యాంక్‌బండ్ చుట్టూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వెంటనే అలర్ట్ అయిన పోలీసులు.. రద్దీకి అనుగుణంగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. నిమజ్జన మార్గాల్లో ప్రత్యేక బారికేడ్లు, ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ పరిసరాల్లో పోలీసులు నిరంతరాయంగా పర్యవేక్షణ చేస్తున్నారు. నిమజ్జనానికి వచ్చే వాహనదారులు.. పోలీసులకు సహకరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు పోలీసు, ఇతర విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేలా భద్రతా ఏర్పాట్లు చేశారు.

# ఉద్యోగులకు గుడ్ న్యూస్..

## రెండు డీఏలకు ప్రభుత్వం అంగీకారం



**హైదరాబాద్,సెప్టెంబర్,23:**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం విడుదలకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు డీఏలకు అంగీకరించింది. ఇవాళ సెక్రటేరియట్‌లో సీఎస్?తో ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగుల డిమాండ్లపై చర్చించిన అనంతరం ప్రభుత్వం రెండు డీఏలను ఆమోదించినట్లు ప్రకటించారు. ఆమోదించిన రెండు డీఏలలో మొదటి డీఏను రాబోయే అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనున్నారు. ఇక రెండవ డీఏను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఉద్యోగులు పీఆర్సీ గురించి డిమాండ్లు చేస్తుండగా ప్రభుత్వం మాత్రం కేవలం డీఏల వరకే పరిమితం కావడం చర్చనీయాశంగా మారింది.

# బీజేపీలో సంస్థాగత ప్రక్షాళన.. కీలక రాష్ట్రాలకు కొత్త ఇంచార్జ్‌ల నియామకం




**న్యూఢిల్లీ,సెప్టెంబర్,23:**రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధినాయకత్వం సంస్థాగత ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా పలు కీలక రాష్ట్రాలకు కొత్త ఇంచార్జ్‌లు, సహ ఇంచార్జ్‌లను నియమిస్తూ పార్టీ జాతీయ నాయకత్వం జాబితాను విడుదల చేసింది. ప్రాంతీయ రాజకీయ సమీకరణాలను బేరీజు వేసుకుంటూ, ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చడమే ధ్యేయంగా ఈ నియామకాలు చేపట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దక్షిణాది రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించిన బీజేపీ హైకమాండ్ కీలక నేతలకు బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ బీజేపీ ఇంచార్జ్‌గా సునీల్ భన్సల్‌ను నియమించగా, సహ ఇంచార్జీలుగా అభయ్‌పాటిల్, రేఖా శర్మలను ఖరారు చేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, క్యాడర్‌లో జోష్ నింపేందుకు ఈ నియామకాలు వ్యూహాత్మకంగా ఉపయోగపడతాయని అంచనా వేస్తున్నారు. ఇక ఏపీ ఇంచార్జ్‌గా అరవింద్ భదౌరియాను నియమించగా, సహ ఇంచార్జ్‌గా వనతి శ్రీనివాసన్‌కు బాధ్యతలు కట్టబెట్టారు. తమిళనాడు బీజేపీ ఇంచార్జీగా రామ్ మాధవ్ వ్యవహరించనుండగా, ఆయనకు సహకారంగా కో-ఇంచార్జ్‌గా డీకే అరుణ ను నియమించారు. ఒడిశా బీజేపీ ఇంచార్జ్‌గా పురంధేశ్వరి కొనసాగుతుండగా, కర్నాటక బీజేపీ కో-ఇంచార్జీగా వెంటేశ్వర్లు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ప్రాంతాల్లో ఎన్నికల వ్యూహాలను పకడ్బందీగా అమలు చేయడానికి ఈ కూర్పు దోహదపడుతుందని భావిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ రాజకీయ పరిణామాలు, జాతీయ రాజకీయాల్లో దాని ప్రాధాన్యత దృష్ట్యా ఉత్తర ప్రదేశ్ బీజేపీ ఇంచార్జ్‌గా వినోద్‌తావ్డేను నియమించారు. అలాగే మహారాష్ట్ర రాజకీయ సమీకరణాల ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మహారాష్ట్ర ఇంచార్జీగా బైజయంత్ పాండాకు బాధ్యతలు అప్పగించారు. మరోవైపు పార్టీలో కీలక నేతగాఉన్న స్మృతి ఇరానీకి ఛత్తీస్‌గఢ్,హర్యానా రాష్ట్రాల బాధ్యతలను కట్టబెట్టారు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల వ్యూహాలను అమలు చేయడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం ద్వారా విజయాలను పునరావృతం చేయడమే లక్ష్యంగా బీజేపీ అధిష్టానం ఈ అడుగులు వేసింది. అనుభవజ్ఞులైన నేతలకు క్షేత్రస్థాయి బాధ్యతలు అప్పగించడం ద్వారా ఎన్నికల సమరానికి పార్టీ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది.

# తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం




హైదరాబాద్, (డీకే చాటింపు)తీగల కృష్ణారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ (టికేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ) ఆవరణలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిసాయి. చివరి రోజున నిర్వహించిన గణనాథుల నిమజ్జన కార్యక్రమం విద్యాసంస్థల ఆవరణలో పండగ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకల్లో దాదాపు 15,000 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఆటపాటలు, నృత్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సాహంగా సందడి చేశారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ ఊరేగింపులో విద్యార్థుల కోలాహలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి లడ్డూ వేలం పాటలో దక్కించుకున్న విజేతలకు కళాశాల చైర్మన్ తీగల కృష్ణా రెడ్డి స్వయంగా గణేష్ లడ్డూను అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి , ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి ,వివిధ విభాగాల ప్రిన్సిపాల్స్, హెచ్ఓడీలు ( హెచ్ ఓ డి– ఎస్ ), అధ్యాపక–అధ్యాపకేతర బృందం మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

# రాష్ట్ర స్థాయి గట్కా పోటీలకు అక్షర హైస్కూల్ విద్యార్థి సై హర్ష ఎంపిక



ఆర్మూర్ సెప్టెంబర్ 23(డీకే చాటింపు ).....ఆర్మూర్ డివిజన్ పరిధిలోని నందిపేట్ మండల కేంద్రంలో లోని అక్షర హైస్కూల్ 10 తరగతి విద్యార్థి సై హర్ష రాష్ట్ర స్థాయి గట్కా క్రీడా పోటీలకు ఎంపికయ్యారు నడిపేట మండలం కుద్వానపూర్ గ్రామానికి చెందిన సై హర్ష కేలో ఇండియా యూత్ గేమ్స్ లో భాగంగా గట్కా అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని లో ఎల్ బి స్టేడియం లో జరిగిన సెలెక్టిన్ ట్రయల్ లో ప్రతిభ కనఁబర్చ ఎంపికాయ్యడు జిల్లాలో గట్కా గేమ్స్ రాష్ట్ర స్థాయి కి ఏంపిక కావడం ఇదే తొలి సారి కావడఓ విశేషం ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ డా : శ్రీకాంత్ రామావత్. స్కూల్ డైరెక్టర్ దివ్య రామావత్ హెడ్ మాస్టర్ అందె మోహన్ కే. శంకర్ కమల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభిందించారు సాయి హర్ష విజయం పట్ల తల్లి తండ్రులు హర్షం వ్యకటం చేసారుి సరైన శిక్ష అందించిన ఫిసికల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఫిసికల్ ఎడ్యుకేటర్ ట్రైనేర్ గంగజాముున రామరాజు పాఠశాల యాజమాన్యం మరియు గ్రామస్తులు అభినందించారు సాయి హర్ష జాతీయ స్థాయి లో కూడా రానించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు సంధ్యారాణి కి ఘనంగా సత్కారం



హైదరాబాద్, సెప్టెంబర్ 23, డీకే చాటింపు:–సరూర్ నగర్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపికైన వి సంధ్యారాణి విక్టోరియా మెమోరియల్ హోమ్ స్కూల్ లో ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు గా సేవలందిస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపికైన సందర్భంగా సంధ్యారాణికి శాలువా కప్పి పూల మాలతో సత్కరించి సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ హై స్కూల్ రాజస ప్రధానోపాధ్యాయులు ఎన్ అరుణ్, బడంగ్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పులకంటి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సంధ్యారాణికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాక్ టౌన్ లో ఘనంగా

# 24వ గణపతి నవరాత్రుల ఉత్సవాలు



ఎల్బీనగర్, సెప్టెంబర్ 23, డీకే చాటింపు:–రాక్ టౌన్ సామాజిక భవనం లో జరుగుతున్న 24వ గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.అలాగే ఈరోజు జరిగిన లడ్డూ ప్రసాదం వేలంలో రూ.3,05,000/–లకు ఇర్ల కోటి రెడ్డి ఇర్ల నిర్మలకుమార్తె ఇర్ల రుచిత కుమారుడు ఇర్ల మోహన్ కృష్ణ రెడ్డి దక్కించుకున్నారు.అలాగే గణపతి కలశాన్ని తుమ్మలపల్లి శ్రీకాంత్ రెడ్డి దంపతులు రూ.51,000/–లకు దక్కించుకున్నారు.వేలంలో పట్టు పంచలు, కొండువాలు, కరెన్సీ దండలు, రూ.10 నోట్ల దండలు, కాయిన్స్‌తో పాటు ఇతర వస్తువులను ఎర్ర లావణ్య మధుకర్, భీమ్ రెడ్డి, బొజ్జ వేణుగోపాల్ రెడ్డి, గోలి ఉమా సురేందర్ రెడ్డి, కడియాల పద్మా ఉమామహేశ్వర్ రెడ్డి, శిరీష––డికెవి శర్మ, కొంతం గోవర్ధన్ రెడ్డి, దండు శ్రీధర్, నాగిరెడ్డి నరేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మన్నే రవీందర్ రెడ్డి తదితరులు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాక్ టౌన్ కమిటీ సభ్యులు మణిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సూర్యనారాయణ, రాంచంద్రారెడ్డి, నవీన్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ కుమార్, ప్రతాప్ రెడ్డి, లింగా రెడ్డి, రాంరెడ్డి, మాధవ రెడ్డి, సత్తి రెడ్డి, కొండల్ రెడ్డి, సీతారాం రెడ్డి, మహేష్ రెడ్డి, నరేష్, సుదర్శన్ చారి తదితరులతో పాటు మహిళలు, చిన్నారులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాక్ టౌన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి మాట్లాడుతూ, భక్తుల సహకారంతో 24వ గణపతి నవరాత్రుల ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# 44 ఏళ్లుగా వైద్య సేవలు..అక్యూ పంక్చర్ వైద్యులు

## నారాయణకుసన్మానం....



బెల్లంపల్లి (డీకే చాటింపు ) గత 44 ఏళ్లుగా ఆక్యుపంక్చర్ (చైనా సూదుల వైద్యం) ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఎస్. నారాయణ సేవలను గుర్తించి తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడుతూ ఎస్. నారాయణ నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఎంతోమందికి అండగా నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పోలియో, పక్షవాతం, కీళ్ల నొప్పులు, నరాల సంబంధిత సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆక్యుపంక్చర్ వైద్యం ద్వారా సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఇంత సుదీర్ఘకాలంగా వైద్య రంగంలో కొనసాగుతున్న ఎస్. నారాయణ సేవలను గుర్తించి సన్మానించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఉస్మాన్ తెలిపారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు గోదావరిఖనిలో అందుబాటులో ఉన్న ఎస్. నారాయణ వైద్య సేవల గురించి తెలుసుకుని, అవసరమైతే నిపుణుల సలహాతో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే సేవలను గుర్తించి, సేవ చేస్తున్న వారిని ప్రోత్సహించడం తాజ్ బాబా సేవా సమితి ప్రధాన లక్ష్యాలలో ఒకటని ఉస్మాన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, బియ్యాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జానకి ఎంక్లేవ్ లోని శ్రీ శివరామ క్షేత్ర ఆలయంలో లడ్డు వేలం

## లడ్డు ప్రసాదాన్ని వేలంలో దక్కించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం – చైర్మన్ మద్ది రాజశేఖర్ రెడ్డి



ఎల్బీనగర్ సెప్టెంబర్ 23 (డీకే చాటింపు ) జానకి ఎంక్లేవ్ కాలనీ లోని శ్రీ శివరామ క్షేత్ర ఆలయంలో నెలకొల్పిన గణనాధుని చెంత నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదాల వేలం బుధవారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మద్ది రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వైస్ చైర్మన్ బి జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన వేలంలో ఆలయ కార్యదర్శి ఎం సతీష్ 2 ప్రసాద లడ్డూలను 87 వేలకు వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు గణనాధునికి సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించటం సాంప్రదాయంగా మా ఆలయంలో కొనసాగుతుందని తెలిపారు. నవరాత్రులు గణనాధుని చెంత పూజలందుకున్న లడ్డు ప్రసాదాలను సొంతం చేసుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయి భక్తుల ప్రగాఢ నమ్మకమని పేర్కొన్నారు.

# జనగామ జిల్లా స్థాయి అస్మిత రగ్బీ సిటీ టోర్నమెంట్స్

## ....చెన్నూరు గ్రామంలో ఉత్సాహంగా రగ్బీ పోటీలు




జనగామ/పాలకుర్తి సెప్టెంబర్ 23 డీకే చాటింపు జిల్లా ప్రతినిధిజనగామ జిల్లా స్థాయి అస్మిత రగ్బీ సిటీ టోర్నమెంట్స్ బుధవారం పాలకుర్తి మండలం చెన్నూరు పాఠశాల క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. 15 సంవత్సరాలు, 18 సంవత్సరాల బాలికల విభాగాల్లో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జనగామ జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలికల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు రగ్బీ క్రీడను మరింత ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి సీఐ భరత్ సుమన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే తెలంగాణ రాష్ట్ర రగ్బీ డెవలప్మెంట్ ఆఫీసర్ శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలు ఉత్సాహంగా రగ్బీ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. గ్రామీణ ప్రాంతాల బాలికలకు ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడలపై ఆసక్తి పెరగడంతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటుకునే అవకాశాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# స్థలంలో ఇళ్లు కట్టకపోతే తిరిగి ఇచ్చేయండి

## గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ..

నెల్లూరు : ఏపీలో వారందరికీ బ్యాడ్ న్యూస్.. డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పట్టాలు పొందిన తర్వాత అందులో ఇంటి నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం లబ్ధిదారులకు అడ్వాన్సులు కూడా అందించింది. అయితే అడ్వాన్స్ పొందిన తర్వాత కూడా కొంతమంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పనులు ప్రారంభించాలని.. కుదరకపోతే డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని నోటీసులు ఇస్తోంది.ఏపీలో ఇంటి నిర్మాణాల కోసం ఇళ్ల పట్టాలు పొంది.. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి అడ్వాన్సులు పొందిన లబ్ధిదారులకు అధికారులు షాక్ ఇస్తున్నారు. వీలైతే ఇంటి నిర్మాణం చేపట్టాలని.. లేకపోతే ప్రభుత్వం అందించిన అడ్వాన్స్ నగదు తిరిగి చెల్లించాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు ఇస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు ఇంటి నిర్మాణం కోసం పట్టాలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన స్థలాలలో వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రజలకు ఒక్కో ఇంటికి రూ.10 వేలు నుంచి రూ.20 వేలు వరకూ అడ్వాన్స్ రూపంలో అందించారు. నిర్మాణాలు చేపట్టలేదు. స్థలం నచ్చకో లేదా ప్రభుత్వ సాయం తక్కువగా ఉందనే కారణంతోనో తెలియదు కానీ.. కొన్నిచోట్ల ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టలేదు.మరోవైపు ప్రస్తుత ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఎస్సీ, బీసీ సామాజికవర్గాల లబ్ధిదారులకు అదనపు సాయం రూపంలో రూ.50 వేలు చెల్లిస్తోంది. అలాగే ఎస్టీ సామాజికవర్గాల వారికి రూ.75 వేలు చొప్పున అందిస్తున్నారు. ఈ సాయం పొందిన తర్వాత కొంత మంది ఇంటి నిర్మాణాలు ప్రారంభి ంచగా.. మరికొందరు మాత్రం ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదు. ఈనేపథ్యంలో అలాంటి వారిలో కదలిక తెచ్చేందుకు.. అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు జారీ చేస్తు న్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించాలని.. అలా వీలు కాకపోతే ప్రభుత్వం అందించిన అడ్వా న్స్ తిరిగి చెల్లించాలని నోటీసులు ఇస్తున్న పరిస్థితి. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించి.. ఆ తర్వాత వాటిని నిలిపివేసిన కుటుంబాలకు.. తిరిగి ఇల్లు కట్టుకునేందు కు ఏపీ ప్రభుత్వం అడ్వాన్సులు అందించింది. కేంద్ర ప్రభుత్వ పథక మైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అలాంటి వారికి అడ్వాన్సు లు అందించారు. అయినప్పటికీ కొంతమంది పనులు ప్రారంభించ కపోవటంతో ఏపీగృహ నిర్మాణ సంస్థ అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నారు. పేదలకు పక్కా ఇళ్లు ఉండాలనేది ప్రభుత్వం ఉద్దేశమన్న గృహ నిర్మాణ సంస్థ అధికారులు.. నోటీసులు ఇస్తున్నామ న్నారు. నోటీసులు అందజేసి పనులు చేపట్టాలని సూచిస్తున్నట్లు గృహ నిర్మాణ సంస్థ అధికారులు చెప్తున్నారు. ఒక వేళ.. అప్పటికీ ఇంటి నిర్మాణానికి ముందుకు రాకపోతే అలాంటి వారి నుంచి అడ్వాన్స్ నగదు రికవరీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు

# మండలి ఛైర్మన్ పై అవిశ్వాసం..?




అమరావతి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద షాక్ తప్పదా? శాసనమండలి కూటమి హస్తగతం కానుందా? మండలి చైర్మన్ పై వేటు తప్పదా? కోర్టులో ప్రతికూల తీర్పు రాబోతుందా? చైర్మన్ పై కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టనుందా? అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం తప్పదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో స్పష్టమైన బలం ఉంది. అయితే చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటికే రాజీనామా చేసిన వారికి ఆమోదం లభించలేదు. చైర్మన్ మోసేన్ రాజు పెండింగ్లో పెట్టారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు.. చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలు పంపించినా ఆమోదానికి మాత్రం నోచుకోలేదు. చైర్మన్ మోసేన్ రాజు ఉద్దేశపూర్వకంగానే వాటిని తొక్కి పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అందుకే ఎమ్మెల్సీల రాజీనామా విషయంలో కూటమి వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం చవిచూసింది. దీంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలుపోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జూకీయ ఖానం తదితర ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరికొందరు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ మండలి చైర్మన్ మోసేన్ రాజు రాజీనామాలకు ఆమోదం తెలపడం లేదు. అలా ఆమోదం తెలిపిన మరుక్షణం వారి రాజీనామాలు అమల్లోకి వస్తాయి. మళ్లీ ఎన్నికలు జరిగి ఆ ఎమ్మెల్సీ స్థానాలు కూటమి ఖాతాల్లో పడతాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరుగుతుంది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలతోనే చైర్మన్ మోసేన్ రాజు అలా వ్యవహరిస్తున్నట్లు ప్రచారంలో ఉ ంది.అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణకోర్టును ఆశ్రయించారు.

# ఆర్మూర్ పట్టణ కేంద్రం లో పండుగ వాతావరణం

ఆర్మూర్ సెప్టెంబర్ 23(డీకే చాటింపు).ఆర్మూర్ డివిజన్ నియోజక వర్గంలో పండుగ వాతావరణం నెలకొంది ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక ఎం.ఆర్ గార్డెన్స్‌లో జన్మదిన వేడుకలను ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు జరిపారు వినయ్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పతకాలను ప్రజలకు అందేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో అశేష జనం మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



డీకే సారథ్యంలో
చాటింపు
తెలంగాణ దిన పత్రిక
గురువారం, సెప్టెంబర్,24, 2026

# అన్ని వివక్షలనూ తొలగించేలా వుండాలి

ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) జనవరి 13న 'ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నియమావళి–2026? (హెచ్.ఇ.ఐ.ఎస్) మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రధాన ఉద్దేశం మతం, జాతి, లింగం, జన్మస్థలం, వైకల్యం ఆధారంగా వివక్ష లేకుండా చూడటం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక బలహీన వర్గాల పట్ల వివక్షను, కుల ఆధారిత వివక్షను నిలువరించడం దీని లక్ష్యం. వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం జరిగిన పోరాటాలవల్ల ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి. అంతేగాని, ఇవేవీ బహుమతిగా వచ్చి పడినవి కాదు. ఈ మార్గదర్శకాలు పెద్ద చర్చకే దారితీశాయి. ఉన్నత వర్గాలవారు తీవ్రంగా నష్టపోతారని కొందరు?' ఇప్పటికే 2012 మార్గదర్శకాల ద్వారా ఎస్‌సి, ఎస్‌టి సెల్స్ ఉన్నాయి. మరి ఈ నూతన నిబంధనలు ఎందుకని?' మరికొందరు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అధికారి అలంకార్ అగ్నిహోత్రి ఏకంగా తన పదవికే రాజీనామా చేశారు. పలు సవరణలు చేయాలని కొందరు కోరుతున్నారు. అసలు ఈ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? నిజంగా వీటి ద్వారా విద్యాసంస్థల్లో వివక్షను పోగొట్టగలమా? వీటి అమలు ఎలా ఉండబోతోంది? మరోవైపు సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలైంది. వాదనలు విన్న కోర్టు స్టే విధించింది. దీనితో నూతన మార్గదర్శకాలలో ఎటువంటి మార్పులు జరుగుతాయనేది పెద్ద ప్రశ్నగానే మారింద్ని, దేశంలో వివక్ష ఈ నాటిది కాదు. కులం పేరుతో, జాతి పేరుతో, లింగం పేరుతో వందల ఏళ్ళగా వివక్ష కొనసాగుతున్నది. వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే నమ్మగలమా? కానీ ఇది అక్షర సత్యం. పుట్టుకనే ఒక "ఘోర ప్రమాదం"గా అభివర్ణించి వారిని ఆత్మహత్య చేసుకునే విధంగా పురికొల్పుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో రోహిత్ వేములపై ఇటువంటి దారుణమే జరిగింది. ముంబై లోని బివైఎల్ నాయర్ హాస్పిటల్‌లో పి.జి వైద్య విద్యార్థిని పాయల్ తాడ్వి గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవడంతో తోటి డాక్టర్ల వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. దర్శన్ సోలంకి కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. సోలంకి 2023 ఐఐటి బాంబేలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థి. తన కులం తెలిసిన తర్వాత తోటి విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వివక్ష ఎదురవుతోందని కుటుంబ సభ్యులతో వాపోయిన కొద్దిరోజులకే ఆత్మహత్య చేసుకున్నారనే అంశాలకు కోర్టు విస్తుపోయింది. నూతన ఆలోచనలకు కేంద్రాలుగా ఉండాల్సిన విద్యాసంస్థలు కుల వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చేదు నిజం. ఇలాంటి కేసులపై కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి మార్గదర్శకాలు తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2021 మధ్య కాలంలో ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, వారిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి సామాజిక వర్గాలకు చెందినవారే ఉన్నారు. యుజిసి గణాంకాల ప్రకారం ఈ దశాబ్ద కాలంలో కుల వివక్ష ఫిర్యాదులు 118 శాతం పెరిగాయి. విద్యార్థుల నమోదులో 14 శాతం ఎస్‌సి వర్గాల విద్యార్థులు ఉంటే, అధ్యాపక వృత్తి వచ్చేసరికి కేవలం 6 శాతానికి పడిపోతోందని అఖిల భారత ఉన్నత విద్యా సర్వే–2025 (ఎ.ఐ.ఎస్.హెచ్.ఇ) గణాంకాలు చెబుతున్నాయి. 2012 మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్‌సి, ఎస్‌టి సెల్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలు, గ్రీవెన్స్ పోర్టళ్లు ఉన్నాయి. అయినప్పటికీ ఇన్ని వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వాటి అమలు అసంబద్ధంగా ఉండమే ఇందుకు ప్రధాన కారణం. యూనివర్సిటీలు, కాలేజీల్లో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఇప్పటికే యుజిసి స్పష్టం చేసింది. అయితే దీని ప్రకారం దేశంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో 'ఈక్వల్‌ఆపర్చునిటీ సెంటర్' (ఇ.ఒ.సి) ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. విచారణ గడువు లోపల ముగించాలి. దోషులుగా తేలితే శిక్షలు కఠినంగా అమలు చేయాలి. అవసరమైతే సంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి. లేదా నిధులను ఆపేయాలి. దీనిలో ముఖ్యమైనది ఈ సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మహిళలు, వికలాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది.

విలేకరులు కావలెను

రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే సారథ్యంలో చాటింపు తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

# ఆచార్య జయశంకర్ ప్రతిభా పురస్కారాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

## వేవా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు



కరీంనగర్ సెప్టెంబర్ 22(డికె చాటింపు)విశ్వకర్మ (విశ్వ బ్రాహ్మణ) ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ VEWA కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ నెల 11 లో తేదీన కరీంనగర్ జిల్లాకు చెందిన విశ్వబ్రాహ్మణ విద్యార్థుల నుండి వివిధ కేటగిరిలలో దరఖాస్తు చేసుకున్న వారిలో నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరచి సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిన వారికి ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు వేవా జిల్లా అధ్యక్షులు కట్టా రవీంద్రాచారి తెలిపారు. మంగళవారం స్థానిక గణాంక భవన్ లో ఏర్పాటుచేసిన ఎజుఔా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ ,ఐఐటీ, మెడిసిన్ తదితర కోర్సులలో ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వివిధ ప్రభుత్వశాఖల్లో పదవీవిరమణ పొందిన ఉద్యోగులతోపాటు, పదోన్నతులు పొందిన ఉద్యోగులను, ఇటీవల నూతనంగా నియామకమైన ప్రభుత్వ ఉద్యోగులను, ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన వారిని సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు వచ్చే అక్టోబర్ నెల 2తేదీలోగా దరఖాస్తులను అవార్డుల కమిటీ కన్వీనర్ KANDUKURI SRINIVAS, H.No. 10-2-372/5/A/1, PTC Road, Vidyanagar, Karimnagar 505001 అనే చిరునామాకు పోస్టు ద్వారా గానీ వాట్సాప్ నెంబర్ 8500820930 నకు గాని మరియు లిరంగు వేణుగోపాలాచారి 8184855999 నకు తగిన ధృవపత్రాలతో పంపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎజుఔా గౌరవాధ్యక్షులు గద్దె జగదీశ్వరాచారి, ప్రధానకార్యదర్శి కనపర్తి దివాకర్, కోశాధికారి వెలిచాల వెంకటస్వామి, సలహాదారులు గుండోజు లక్ష్మయ్య, గజ్జెల హరిహరా చారి , కడార్ల రవీందర్ , బూరుగుపల్లి రవీందర్ గారు రాష్ట్ర, జిల్లాప్రతినిధులు కందుకూరి దయానంద్, కోహెడ చంద్రమౌళి, కందుకూరి శ్రీనివాస్, రంగు వేణుగోపాలచారి, వడ్లూరి రాజేశ్వర్, కాసర్ల వరప్రసాద్,పెద్దప్యాట రాజు, ఉమాశంకర్,రవీందర్,ఓపి రఘురాం, రఘునాథ్, బ్రహ్మానందం , ఐల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కష్టాలు తీరేనా ఖరీఫ్ పంటలు గట్టెక్కేనా



నిజామాబాద్ ప్రతినిధి , సెప్టెంబర్ 23(డీకే చాటింపు) : ఖరీఫ్ 2026–27 సీజన్ వర్షాలు అంతంత మాత్రమే పడడంతో బోర్ వేల్ పైన ఆధారపడి పంటలు వేసిన రైతులు కరెంట్ సరఫరాను తగ్గించడంతో నీళ్లు అందక అష్ట కష్టాలు పడుతున్నారు. 9 గం.లు కూడా కరెంట్ సరఫరా సరిగా రావడం లేదని గుపనపల్లి శివారు రైతులు రాజన్న,మైసయ్య తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలినినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవక నీరు అందడం లేదని పంటలు పొట్ట దశలో ఉన్నాయని 16 గం.ల కరంటైన ఇవ్వాలని కోరారు. జిల్లాలో 4.35 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారని, 12లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్న అధికారులు కరెంటు పై దృష్టి పెట్టాలని రైతులకు 16 గం.ల కరెంట్ సరఫరా చేయాలని కోరారు.

736 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.

ఖరీఫ్ పంటలు రైతుల నుండి కొనుగోలు చేయుటకు నిజామాబాద్ జిల్లా లో 736 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించామని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం జిల్లాలో ఈసారి అన్ని ప్రాంతాల్లో రైతులకు అందుబాటులో ఉండేలా 736 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. గత రబీలో 660 కేంద్రాలు కొనసాగగా, ఈసారి అదనంగా 76 కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయనున్నా మని తెలిపారు. రాష్ట్రంలోనే మొదటగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం దిగుబడులు చేతికి అందనున్న దృష్ట్యా, అక్టోబర్ మొదటి వారం నుండే రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నా మని వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన సౌకర్యాలు కల్పించా లని కలెక్టర్ సూచించారు. గన్నీ బస్తాలు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు, టార్పాలిన్లు సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కాగా, కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఈసారి రైస్ మిల్లులకు పంపే అవకాశంలేనందునధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చేందుకు అవసరమైన గిడ్డంగులు, అనువైన స్థలాలను గుర్తించా లని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గిడ్డంగులతో పాటు మార్కెట్ కమిటీ గోడౌన్ లు, ప్రైవేట్ గిడ్డంగులను ధాన్యం నిల్వ కోసం క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడ కూడా ధాన్యం నిల్వ చేసే విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. అవసరమైన పక్షంలో ధాన్యం భద్రపర్చేందుకు వీలుగా మూతపడిన రైస్ మిల్లులు, పరిశ్రమలతో పాటు ఫంక్షన్ హాళ్లు, అనువైన ఖాళీ స్థలాలను కూడా గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ, ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చిత్త శుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు,అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## అధికారులతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా



నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 23( డీకే చాటింపు): సమీకృత జిల్లాకార్యాలయా ల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లు ఎంపీడీఓ లతో కీలక అంశాలపై సమీక్ష జరిపారు. హౌసింగ్ శాఖ పనితీరును సమీక్షిస్తూ, మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ పెండింగ్ ఇళ్ళ నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని అన్నారు. రెండవ విడత మంజూరీ లను వేగవంతం చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ఈ నెలాఖరు నాటికి పూర్తి కావాలని అన్నారు. 8274 డబుల్ బెడ్ రూమ్ లు పూర్తి కాగా, ఇప్పటికే వాటిలో 6713 ఇళ్ళ కేటాయింపులు పూర్తయ్యాయని, మిగిలిన 1561 ఇళ్ళను కూడా వారం వ్యవధిలో లబ్దిదారులకు లాటరీ పద్ధతిన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా కేటాయింపులు జరపాలని కలెక్టర్ ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్ణీత గడువు కంటే ముందే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తప్పవని అన్నారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించిన కలెక్టర్, వచ్చే వారం నాటికి ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్ లో ఉండకుండా అన్నింటినీ పరిష్కరించాలని గడువు విధించారు. తహసిల్దార్, ఆర్డీఓ లాగిన్లలోని అన్ని మాడ్యుల్స్ కు సంబంధించిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ, భూ భారతి నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. మైనారిటీ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ అబ్దుల్ హమీద్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. షాదీ ముబారక్ పథకం కింద జిల్లాకు 19.98 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించగా, 7.79 కోట్లు మాత్రమే ఇప్పటివరకు పంపిణీ జరిగిందన్నారు. ఇతర సంక్షేమ పథకాల విషయంలోనూ ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదన్నారు. లబ్దిదారుల ఎంపిక విషయంలోనూ అధికారులు జాప్యం చేయకుండా దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ అర్హత కలిగిన వారికి ఆమోదం తెలుపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఐ.టీ టవర్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్





నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 23(డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐ.టీ టవర్ ను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. ఐ.టీ టవర్ కేంద్రంగా కొనసాగుతున్న వివిధ కంపెనీల వివరాలను, వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 13 కంపెనీలలో 380 మంది వరకు పని చేస్తున్నారని టీ.జీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ శివ ప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా కంపెనీల నిర్వాహకులను, అందులో పని చేస్తున్న ఐ.టీ ఉద్యోగులను కలిసి స్థానికంగా అన్ని సదుపాయాలు అందుబాటు లో ఉన్నాయా అని ఆరా తీయగా, వారు సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత మేరకు ఎక్కువ కంపెనీలు స్థానికంగా నెలకొల్పేలా చూడాలని, తద్వారా ఈ ప్రాంత యువతకు స్థానికంగా మరింత ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభించేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ సూచించారు. వినూత్న ఆలోచనలు, సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్ట్ అప్ కంపెనీలకు ఐ.టీ టవర్ చక్కటి వేదికగా నిలుస్తుందని, దీనిని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట టీ.జీ.ఐ.ఐ.సీ ఏ.ఈ శివకృష్ణ ఉన్నారు.

# వినాయక నగర్ లో గణపతి హోమం ఘనంగా ఉత్సవాలు





నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 23( డీకే చాటింపు):నిజామాబాద్ నగరం లో వినాయక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గంగస్థాన్ 2 రాజా రాణి కౌంటీ గణేష్ మండలి వారు మంగళవారం వినాయక శోభాయాత్ర నిర్వహించి ఎఎ నిమజ్జనం చేశారు. వినాయక నగర్ ఆర్యవైశ్య సంఘం లో గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ నగర ఎమ్మెల్యే, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సి ఎన్ ఆర్ హోమ్స్ లో వినాయక మండపంలో లక్ష పత్రీ,గరిక , గౌ పూజ నిర్వహించారు. ప్రెస్ క్లబ్ లో లడ్డు వేలం వేయగా జర్నలిస్ట్ రజినీకాంత్ 13211/– రూ.లకువేలం పాటలో దక్కించుకున్నారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్ శ్రీ ఓం గణేష్ మండలి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్




నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 23 (డీకే చాటింపు):పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గల శ్రీ ఓం గణేష్ మండలి వద్ద నేడు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిలుగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, మరియు అదనపు కలెక్టర్ శ్రీ భుజంగా రావ్ పాల్గొన్నారుమొదట పూజా కార్యక్రమం అనంతరం పోలీస్ కమిషనర్ మరియు అదనపు కలెక్టర్ గార్లు కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వచ్చినటు వంటి వారికి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ అన్నదాన కార్య క్రమంలో పెద్ద మొత్తంలో స్నేహా సొసైటీ , గ్రేసీ ఆర్గనైజషన్ విధ్యార్డులు మరియు పోలీస్ సిబ్బంది, సామన్య ప్రజలు హాజరు కావడం జరిగింది. కార్యమ్రం లో అదనపు డి.సి.పి అడ్మిన్ శుభం ప్రకాష్ , అభిగ్యాన్ మాలవియా ఆర్మూర్ సబ్ కలెక్టర్ , సురేష్ అసిస్టెంట్ కలెక్టర్, సందీప్ ,ప్రోబ్షనరీ డిప్యూటీ కలెక్టర్ ,టి. పరమేశ్వర్ ,జిల్లా ఫైర్ ఆఫీసర్ , శ్రీకాంత్ రెడ్డి జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్, నిజామాబాద్ టౌన్ ఏసిపి ప్రకాష్ , ఎ.ఆర్ ఎ.సి.పి కృష్ణ , సి టి సి ఎ.సి.పి రాజశేఖర్ , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , సి. ఐ లు , ఎస్. ఐ లు , రిజర్వు ఇన్స్పెక్టర్స్ లు , ఆర్.ఎస్.ఐలు , ఏ.ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌలే జగన్నాథం

హైదరాబాద్ సెప్టెంబర్ 23, డీకే చాటింపు:– హస్తినాపురం యూత్ అసోసియేషన్ ఈస్ట్ కమిటీ వారు నిర్వహించిన వినాయకుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ది అఖిల భారత విశ్వ కర్మ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ను ఆహ్వానించడం జరిగింది. ఈరోజు అక్కడికి వెళ్లి వినాయకుని ఆశీర్వాదం తీసుకొని భోజనం తాంబూలాలు స్వీకరించి రావడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భగవంతుని కృప అందరిపైనా ఉండాలని, ప్రతి ఒక్కరు ఐకమత్యం గా ఉండాలని, అలాగే భక్తి శ్రద్దలతో నిర్వహించే నవరాత్రుల నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్ చారి, యూత్ అధ్యక్షులు కౌలే అభిషేక్, రాజేష్, కమిటీ మహిళలు, కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ భక్తి భావనతో జరుపుకున్నందున వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



# యురేనియం అంశంలో జాగ్రత్తలు తీసుకుంటాం: ట్రంప్



వాషింగ్టన్: ఇరాన్ వద్ద ఉన్న శుద్ధీకరించిన యురేనియం గురించి ఎవరూ బాధపడాల్సినఅవసరం లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. యురేనియం విషయంలో ఫర్ఫెక్ట్ కేర్ తీసుకుంటామన్నారు. టెహ్రాన్‌తో రెండు వారాల పాటు కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన కీలకమైన యురేనియం అంశంపై స్పందించారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ఏఎఫ్‌పీతో జరిగిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. యురేనియం అంశంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటామని, ఒకవేళ ఆ అంశంపై డీల్ కుదరకుంటే తానేమీ తగ్గేవాడిని కాదన్నారు. ఇరాన్‌పై సాగిన సమరంలో అమెరికా పూర్తిగా, సమగ్రమైన విజయాన్ని సాధించిందని, ఇది 100 శాతం విక్టరీ అని, దీంట్లో ప్రశ్నలు లేవనెత్తే అంశమేలేదన్నారు. ఇరాన్ వద్దసుమారు 500 కిలోల శుద్ధీకరించిన యురేనియం ఉన్నట్లు కొన్ని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే 38 రోజులగా సాగిన యుద్ధం కూడా యురేనియం కోసమే అన్న ఆరోపణలు వస్తున్నాయి.అమెరికాతో కాల్పుల విరమణకు ఇరాన్ అంగీకరించినా.. ఆ దేశం మాత్రం యురేనియం అంశంలో పట్టుపట్టినట్లు తెలుస్తోంది. శుద్ధీకరించిన యురేనియం నిల్వలు తమ వద్దే ఉంచుకునేందుకు అమెరికాపై వత్తిడి తెచ్చే ప్రయత్నం చేసినట్లు భావిస్తున్నారు. మధ్యవర్తుల సమక్షంలో 10 పాయింట్ల ప్లాన్‌కు అమెరికా,ఇరాన్ పరస్పరం అంగీకరించాయి. కానీ యురేనియం శుద్ధీకరణ ప్రోగ్రామ్‌కు అనుమతి ఇవ్వాలని అమెరికాను ఇరాన్ వేడుకున్నట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం అంశంలో ఇరాన్‌ను చైనా ప్రోత్సహించినట్లు తెలుస్తోందని ట్రంప్ తెలిపారు. దౌత్యం దిశగా ఇరాన్‌ను చైనా ఒప్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇరాన్ అణ్వాయుధాన్ని సమకూర్చుకోవద్దు అంటే, అప్పుడు ఆ దేశానికి యురేనియం అందకుండా చేయాలని, ఈ అంశంలో అమెరికా పట్టుపట్టినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో జరిగే శాంతి ఒప్పందంలో యురేనియం ప్రస్తావన తప్పకుండా ఉంటుందన్నారు. ఇరాన్‌ను దౌత్యమార్గం వైపు మళ్లించడంలో చైనా కీలక పాత్ర పోషించిందన్నారు.

మే నెలలో ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ఆయన భేటీ కానున్నారు. ఏప్రిల్‌లో జరగాల్సిన ఆ మీటింగ్‌ను ఇరాన్ వార్ వల్ల వాయిదా వేశారు. అమెరికాతో యుద్ధం సమయంలో ఇరాన్‌కు చైనా సహకరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇరానీ ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్న దేశంలో చైనా అగ్రస్థానంలో ఉన్నది.

# రష్యా నిర్ణయంపైనే బంగారం ధరలు



న్యూఢిల్లీ, : అంతర్జాతీయ పరిస్థితులు బంగారాన్ని కంట్రోల్ చేస్తున్నాయి. రష్యా రూబుల్‌తో వ్యాపారం కారణంగా పరిస్థితి దిగజారిందని అంటున్నరు. తిరిగి రష్యా డాలర్‌తో వ్యఆరాన్ని పునరుద్ధరిస్తేనే బంగారం రేట్లు దిగి వస్తాయని అంటున్నారు. బంగారం అంటే ఇష్టపడేవారికి పండగలాంటి అంచనాను నిపుణులు వెలువరించారు. ఇప్పుడు 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.లక్షన్నర పైగా ఉండగా, ఇది రూ.లక్ష లోపునకు రావచ్చని.. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 5,000 డాలర్ల వద్ద కదలాడుతుండగా, 3,000 డాలర్లకు దిగిరావచ్చని అంచనా వేస్తున్నారు. రష్యా కనుక అమెరికా డాలర్లలో వాణిజ్యాన్ని పునఃప్రారంభించినప్పుడే, ఇది జరుగుతుందని పేర్కొంటున్నారు. అంతర్జాతీయ విపణికి అనుగుణంగా దేశంలో గతేడాది బంగారం, వెండి ధరలు శరవేగంగా దూసుకెళ్లాయి. ఏడాది వ్యవధిలోనే బంగారం ధర 70 శాతానికి పైగా పెరిగి, గత నెలలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1.80 లక్షలకు మించి గరిష్ఠస్థాయిని తాకినా, ప్రస్తుతం రూ. 1.59 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయంగానూ ఔన్సు బంగారం ధర 5600 డాలర్లపైకి వెళ్లినా, మళ్లీ ఇప్పుడు 5000 డాలర్ల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించాక, అంతర్జాతీయ అనిశ్చితులు పెరగడంతో, సురక్షితమని భావిస్తూ బంగారంపైకి పెట్టుబడులు వెల్లువెత్తుతుండటమే ధరల వృద్ధికి కారణం. ఆ రెండు దేశాల మధ్య శాంతి చేకూర్చాలని, వచ్చే జూన్ కల్లా యుద్ధాన్ని నిలిపివేయాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నారు. ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఆయన సంప్రదింపులు జరిపారు. రష్యా చమురు కొనకుండా, భారత్ సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించడంతో, రష్యా కూడా దారికి వస్తున్న సూచనలున్నాయి. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు, అమెరికా డాలర్లలో వాణిజ్యం నిర్వహించేందుకు రష్యా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తా ఏజెన్సీ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీలు తేవాలన్న బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల సన్నాహాలకు ఇది పెద్ద ఎదురుదెబ్బే. రష్యా కనుక అంతర్జాతీయ వాణిజ్య సెటిల్‌మెంట్లను డాలర్లలో నిర్వహిస్తే, అమెరికా కరెన్సీకి ఊపొస్తుంది. పసిడిపై పెట్టుబడులు మళ్లీ డాలర్‌కు చేరతాయి. అప్పుడు కేంద్రబ్యాంకులూ బంగారం కొనడం ఆపేస్తాయి. అంతర్జాతీయ పసిడి నిల్వల్లో 20 బ్రిక్స్ దేశాల వద్దే ఉన్నాయని అంచనా. బ్రిక్స్ దేశాలతో అనుబంధం ఉన్న దేశాల నుంచే, అంతర్జాతీయ పసిడి ఉత్పత్తిలో 50? వాటా ఉంది. ఇప్పుడీ దేశాలన్నీ బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నా, అతి తక్కువగా మాత్రమే విక్రయిస్తున్నాయి.

# మ్యాచ్ మేకింగ్ 2.0



ఒకప్పుడు పెళ్లిచూపులంటే.. అటేడు తరాలు, ఇటేడు తరాల గురించి పెద్దలు మాట్లాడుకున్నాకే మొదలయ్యేవి. తేనీటితో వచ్చే వధువుని నిమిషాల్లో చూసి నూరేళ్ల బంధానికి క్షణంలో ఓ నిర్ణయం చెప్పాల్సి ఉండేది. తరాలు మారాయి. ఏడు తరాల ముచ్చట్లు మూలపడ్డాయి. వెనుక ఉన్న ఆస్తులు, మీదఉన్న బాధ్యతలు ముందుకొచ్చాయి. ఒక్క ఫొటో అప్‌లోడ్ చేస్తే చాలు.. కంప్యూటర్ ఆల్గారిథమే ఓ తోడుని వెదికిపెట్టే మ్యాట్రిమోని సైట్లు ఎంట్రీ ఇచ్చాయి. నేటితరానికి ఈ సైట్లూ బోర్ కొట్టినట్టు ఉన్నాయి. ఆన్‌లైన్‌లో అంతులేని స్క్రోలింగ్ కంటే.. ఆఫ్‌లైన్‌లో ఆత్మీయ సమావేశంలోనే తోడుని వెదుక్కుంటున్నాయి. ఇలాంటివారిలో కొత్త ఆశలు రేకెత్తించి.. తోడుకోసం దౌడు తీయిస్తున్న మ్యాచ్ మేకింగ్ ఈవెంట్స్ వచ్చేస్తున్నాయ్. దూరభారమని మ్యాట్రిమోనీలో సంబంధాలు వెదుక్కుంటే.. వేల ప్రొఫైల్స్, అంతులేని స్క్రోలింగ్, గంటల కొద్దీ చాటింగ్ సమయాన్ని తినేస్తోంది. అన్నీ కుదిరాక.. తీరా కలిశాక కొందరికి నిరాశే మిగులుతున్నది. స్క్రీన్ మీద కనిపించినట్టుగా మనుషులు ఉండరు. అప్‌లోడ్ చేసినట్లుగా ప్రొఫైల్ ఉండదు. మ్యాట్రిమోనీల్లో ఎంతోమందికి ఎదురయ్యే చేదు అనుభవమిది. అందుకే, టెక్నాలజీ అనేది పరిచయానికి వారధిగా ఉండాలి. అదే జీవితం కావొద్దు. ఆదర్శాలు, వివాదాలు లేకుండా పారదర్శకంగా పెళ్లి చూపులు ఉండాలని నేటితరం కోరుకుంటోంది. అందుకే పెళ్లిచూపులు మళ్లా ఆఫ్‌లైన్‌లోకి మారిపోతున్నాయ్. ఇటేడు తరాలు, అటేడు తరాలు కాకుండా.. ఇద్దరి ఆలోచనలు కలిస్తే చాలు కలిసి పయనిద్దామనే పెళ్లి ప్రమాణాలు పెట్టుకుంటోంది యువత. ఈ కొత్త ప్రమాణాలకు తగ్గట్టు 'పర్సనలైజ్డ్ మ్యాచ్ మేకింగ్' ఈవెంట్లు టెంట్లు వేసి పిలుస్తున్నాయ్. మ్యాచ్ మేకింగ్ యాప్స్‌లో వేల మందిని చూడటం కంటే.. తమ అభిరుచులకు తగ్గట్టుగా ఉండే నలుగురిని నేరుగా కలవడమే మేలనుకుంటున్న వాళ్లు ఈ ఈవెంట్లకు పోలోమంటూ వస్తున్నారు. 'స్పీడ్ డేటింగ్', 'సింగిల్స్ మిక్సర్', 'కర్యూటెడ్ డిన్నర్స్' పేరుతో మెట్రో నగరాల్లో పెళ్లి చూపులు చూడముచ్చటగా జరుగుతున్నాయ్.

ఏడడుగుల కోసం తొలి అడుగు: పెళ్లి పంట పండించడానికి కలవాల్సింది మనస్తత్వాలు కానీ, అల్గారిథమ్స్ కాదని భావించేవాళ్లు మనసుని అర్థం చేసుకోవడానికి ఆఫ్‌లైన్‌లోకి వస్తున్నారు. ప్రొఫైల్ సరిపోయినా.. పర్సనల్ ఇంట్రెస్ట్‌లు కూడా సరిపోవాలని కోరుకుంటున్నారు. ఒకటీ, రెండు సిట్టింగుల్లో మాటామాటా కలిపి తనేమిటో చెబుతూ, అవతలివాళ్లేమిటో తెలుసుకుంటున్నారు. ఇలాంటి మాటల ముచ్చట్లు కలపడానికే ప్రైవేట్ ఈవెంట్స్. మ్యాచ్ మేకింగ్ ఈవెంట్లలో కావాలనుకున్న వాళ్లను కలుపుకొనిపోతే సమయం సరదాగా గడిచిపోతుంది. విందు, వినోదాలతోపాటు అర్థం చేసుకోవాల్సిన మనుషితో సమయం గడిచిపోతుంది. ఇక్కడ 'వైబ్'ని చెక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఒకరికొకరు అర్థమైతే ఏడడుగుల బంధానికి అక్కడే తొలి అడుగు పడుతుంది.

యంగ్ ఫీలింగ్స్!: ఆన్‌లైన్‌లో చూసేది కేవలం 'ప్రదర్శన' మాత్రమే. మనిషి హావభావాలు, మాటతీరు, నిజాయతీ ముఖాముఖిగా మాట్లాడుకున్నప్పుడే తెలుస్తాయి. 'స్క్రీన్ మీద వందసార్లు చూసే కంటే.. ఒక్కసారి కళ్లలోకి చూసి మాట్లాడటం మిన్న' అని యువత భావిస్తోంది. డేటింగ్ యాప్స్ బోర్ కొట్టిన వారు, తోడు కోసం సీరియస్‌గా వెతికేవారు మళ్లీ రియాలిటీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇది ఎంతమేలంటే.. ఫేక్ ఐడీ భయం లేదు. పూర్తిగా వెరిఫై చేసిన వ్యక్తులను మాత్రమే ఈవెంట్‌కి అనుమతిస్తారు. కాబట్టి సందేహాలు లేకుండా సంబంధాన్ని కలుపుకోవచ్చు. ఈ సౌలభ్యం వల్లే యువత ఈ ట్రెండ్‌ని ఆదరిస్తోంది. ఈ కొత్త మార్పు వివాహ వ్యవస్థలో పారదర్శకతను, ఆత్మీయతను పెంపొందిస్తుందని ఆశిద్దాం!

# అమరావతికి హైస్పీడ్ కారిడార్..

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు, మౌలిక వసతుల కల్పన, హైస్పీడ్ కారిడార్లపై ఫోకస్ చేసింది. ఎప్పటికప్పుడూ కేంద్ర ప్రభుత్వంతో వందే భారత్ రైళ్లు పెంచడం, బుల్లెట్ రైలు అవకాశాలపై చర్చలు జరుపుతూనే.. రాష్ట్రంలో వీలున్నచోట హైస్పీడ్ కారిడార్ల ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఏపీకి మరో హైస్పీడ్ కారిడార్ రానుంది. కోల్‌కతా–చెన్నై జాతీయ రహదారి–16 ఏపీ మీదుగా వెళ్తుండగా.. దీనికి సమాంతరంగా ఒక కొత్త హైవే నిర్మించాలని కేంద్ర రవాణా, జాతీయ రహ దారుల మంత్రిత్వశాఖ (మోర్త్) నిర్ణయం తీసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి ఏపీ మీదుగా తమిళనాడు రాజధాని చెన్నైకి గ్రీన్‌ఫీల్డ్ హైస్పీడ్ కారిడార్ నిర్మించేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్టు ఎలైన్‌మెంట్‌పై మోర్త్ ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఇందుకోసం సలహా సంస్థను ఎంపికచేసి, హైవే ఎలా నిర్మించాలనే దానిపై అధ్యయనం చేయించనుంది. ఇప్పటికే కోల్‌కతా–చెన్నై హైవేలో భాగంగా కత్తిపూడి–కాకినాడ నుంచి ఒంగోలు వరకు జాతీయ రహదారి 216 ఉంది. కేంద్రం తాజాగా కోల్‌కత్తా నుంచి చెన్నై మధ్య హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త హైవే విశాఖపట్నం సిటీకి సమీపం నుంచి వెళ్లుంది. విజయవాడ సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌తో హైస్పీడ్ కారిడార్ కలపనున్నారు. తద్వారా గుంటూరు అవతల అదే ఔటర్ రింగ్ రోడ్ నుంచి మిగిలిన భాగం కొనసాగుతుంది. ఆ మార్గాన్ని చెన్నై వరకు నిర్మించకపోయినా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మధ్య కోల్‌కతా–చెన్నై హైవేలో కలపాలని మోర్త్ ప్లాన్ చేసింది. దీన్ని పూర్తి స్థాయిలో చెన్నై వరకు కొనసాగిస్తేనే గ్రీన్‌ఫీల్డ్‌తో పాటు, యాక్సెస్ కంట్రోల్ హైవే నిర్మాణం జరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత కోల్‌కతా–చెన్నై హైవే మీద వాహనాల రద్దీ అధికంగా ఉంది. రోజురోజుకూ విపరీతంగా రద్దీ పెరుగుతుండటం తో ఈ హైవే అవసరం ఉంది. కానీ పూర్తి మార్గంలో ఆరు వరుసలు నిర్మించలేదు. కొన్ని ప్రాంతాల్లో 4 లేన్లు మాత్రమే ఉన్నాయి. దాంతో వాహనాలు వేగంగా వెళ్లే అవకాశం లేదు.

# జగన్ లో ఎంత మార్పో..!



విజయవాడ: గతఎన్నికలలో తెచ్చిన ఓటమి వైసీపీ అధినేత జగన్ లో మార్పు తెచ్చినట్లు కనపడుతుంది. వైసీపీ అధికారంలోకి రాకముందు,తర్వాత కూడా జగన్‌ను నేరుగా కార్యకర్తలను కలిసే అవకాశముండేది కాదు. ఏదైనా జిల్లాల పర్యటనలకు వచ్చినప్పుడు మాత్రమేఅదీ వాహనంలో ఉండి పలకరింపులు తప్పించి జగన్ ను ముఖ్య కార్యకర్తలు నేరుగా కలిసే అవకాశముండేది కాదు. ఇక 2019 నుంచి 2024వరకూ అధికారంలో ఉన్న సమయంలో జగన్ నేతలను, ఎమ్మెల్యేలను, మంత్రులను కూడా కలిసేవారు కాదు. ఆయన చుట్టూ ఉన్న కోటరీ నేతలను కలవనివ్వకుండా చేసేదని సాక్షాత్తూ విజయసాయిరెడ్డి లాంటి నేతలే బయటకు వచ్చిన తర్వాత ఆరోపణలు చేశారు.అయితే జగన్ ఓటమి తర్వాత కొంత మార్పు వచ్చినట్లు కనపడుతుంది. ఇప్పుడు జగన్ బెంగళూరు నుంచి తాడేపల్లికి ఎప్పుడు వచ్చిన నేతలతో పాటు ఇతర నియోజక వర్గాల నుంచి వచ్చిన కార్యకర్తలకు కూడా ప్రత్యేకంగా సమయాన్ని కేటాయిస్తున్నారు. వారితో ముచ్చటిస్తున్నారు. కార్యకర్తలతో ఫొటోలు దిగుతున్నారు. ఓటమి తర్వాత ఇప్పటికే బెంగళూరుకు మకాం మార్చిన జగన్ నెలలో రెండు సార్లు తాడేపల్లికి వస్తారు. ఆయన వస్తారని రాష్ట్రం నలుమూలల నుంచివచ్చిన వారిని నిరాశపర్చకుండాజగన్ వారితోప్రత్యేకంగా సమావేశమవుతున్నారు. వారి వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకుంటున్నారు. దీంతో క్యాడర్ లో భరోసా నింపే అవకాశముంటుందని ఆయన భావించి కార్యకర్తలకు కలుసుకునే అవకాశం కల్పించారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత వరసగా కార్యకర్తలపై కేసులు నమోదవుతుండటం, ఇక ఎన్నికలకు మూడేళ్లు మాత్రమే సమయం ఉండటంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరుగుతుండటంతో కార్యకర్తలు ఖచ్చితంగా పార్టీ విజయానికి దోహదపడతారని ఆయన గుర్తించినట్లుంది. అందుకే గత కొన్నేళ్లుగా దూరం పెట్టిన కార్యకర్తల భుజంపైన చేతులు వేసి మరీ ఫొటోలు దిగుతున్నారంటే ఖచ్చితంగా జగన్‌లో మార్పు వచ్చిందంటున్నారు. ఇక నేతలయితే ఎలాంటి అపాయింట్ మెంట్ లేకపోయినా అప్పటికప్పుడు కలవాలన్నావెళ్లి కలిసే వీలు కల్పించారు. దీంతో క్యాడర్ నుంచి లీడర్ల వరకూ జగన్‌లో వచ్చిన మార్పును చూసి ఆశ్చర్యపోతున్నారట. ఇదే పరిస్థితి భవిష్యత్ లోనూ కొనసాగాలని కోరుకుంటున్నారు.

# తెలంగాణలో హెల్త్ ఏటీఎంలు

హైదరాబాద్, : తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ శుభవార్త తెలిపింది. ఆరోగ్య సేవలను మెరుగపర్చేందుకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక సదుపాయాలు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా టెక్నాలజీతో కూడుకున్న హెల్త్ ఏటీఎంలను తీసుకురావాలని యోచిస్తోంది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా కొన్ని ఆస్పత్రుల్లో తీసుకురాగా.. ఇవి విజయవంతమయ్యాయి. దీంతో మరిన్ని ఆస్పత్రుల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఔట్ పేషెంట్లు ఎక్కువగా ఉండే హాస్పిటల్స్‌లో వీటిని నెలకొల్పనుంది. హెల్త్ ఏటీఎంలుగా పిలుస్తున్న ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్టింగ్ మెషీన్లను త్వరలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులోకి రానున్నాయి.ప్రస్తుతం కింగ్



కోఠి జిల్లా హాస్పిటల్, మలక్ పేట్ ఏరియా ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేశారు. ప్రయోగాత్మకంగా వీటిని ఏర్పాటు చేసి పరీక్షించారు. ఇవి పూర్తిగా విజయవంతం అయ్యాయి. రోగ నిర్ధారణలో ఇవి ఖచ్చితత్వాన్ని చూపిస్తున్నాయి. ఈ హెల్త్ ఏటీఎంలలో పరీక్షలు చేయించుకున్న రోగుల నమూనాలను టీ డయాగ్నోస్టిక్ కేంద్రాలకు పంపారు. ఇక ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్లలో కూడా పరీక్షలు నిర్వహించారు. హెల్త్ ఏటీఎంలలో వచ్చిన రిజల్ట్స్.. వీటిల్లోనే అలాగే వచ్చాయి. ఫలితాలు సరిపోవడంతో హెల్త్ ఏటీఎంల పనితీరు బాగుందనే అంచనా అధికారులు వచ్చారు. దీంతో మరిన్ని ప్రభుత్వ దవాఖానాల్లో వీటిని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఇప్పటికే వీటిపై ప్రభుత్వానికి ఒక నివేదికను అధికారులు సమర్పించారు. రోగుల రద్దీ ఎక్కువగా ఉంటే హాస్పిటల్స్‌లో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య సేవలు వేగంగా అందించవచ్చుఈ హెల్త్ ఏటీఎంలు కొన్ని నిమిషాల వ్యవధిలోనే 132 రకాల టెస్టులు ఆటోమేటిక్‌గా చేస్తాయి. డాక్టర్‌తో సంబంధం లేకుండా ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు అన్నీ పూర్తి చేస్తాయి. అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ వైద్య పరికాలతో పనిచేసే ఈ ఏటీఎంలు..రోగిబాడీని స్కాన్ చేసి బీపీ, రక్తంలో ఆక్సిజన్ స్థాయి. బరువు, ఎత్తు, బాడీ టెంపరేచర్ వంటి వాటిని వేగంగా కొలుస్తాయి. ఇక డెంగ్యూ, మలేరియా. యూరిన్, కొలెస్ట్రాల్, ఈసీజీ, షుగర్, హెచ్ఐడీ వంటి ర్యాపిడ్ టెస్టులు వేగంగా చేస్తాయి. ఇక రోగి డిజిటల్ హెల్త్ రికార్డ్ తయారుచేసి భద్రపరుస్తుంది. ఇక టెస్టులు పూర్తయిన తర్వాత దీని ద్వారానే డాక్టర్‌తో మాట్లాడుకోవచ్చు. ఓ ప్రైవేట్ సంస్థ ఈ యంత్రాలను అభివృద్ధి చేయగా.. రెండు నెలల పాటు పరీక్షించారు. వీటి వల్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో వేగంగా రోగులకు సేవలు అందుతున్నాయి. డాక్టర్ల కోసం వెయిట్ చేసే పని తప్పుతుంది. ఇలా వీటి వల్ల అనేక లాభాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

న్యూఢిల్లీ:ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్–అమెరికా (ఎసజీని–జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మీషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది.


# ప్రైవేట్ సహకారంతో రిజిస్టార్ కార్యాలయాలకు మహర్దశ

హైదరాబాద్,: తెలంగాణలో రెవెన్యూ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డు పరిధిలో 39సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11క్లస్టర్లుగా విభజించి, అత్యాధునిక సౌకర్యాలతో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. వివాహ రిజిస్ట్రేషన్లకు మినీ మ్యారేజ్ హాల్, గర్భిణీలకు ఫీడింగ్ రూమ్స్, పిల్లలకు క్రెచ్ వంటి ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోనూ ఇలాంటి భవనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో స్వార్థపూరిత నిర్ణయాల వల్లచిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంస్కరిస్తున్నామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్ట ర్లుగా విభజించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ప్రైవేటు నిర్మాణ సంస్థల సహకారంతో వీటిని అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నామన్నారు.

సుమారు 3నుంచి 5ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే ఈకార్యాల యాల్లో కేవలం రిజిస్ట్రేషన్లే కాకుండా, ప్రజల సౌకర్యార్థం అనేక ప్రత్యేక వసతులను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ సమీకృత భవనాల్లో కేవలం ఆఫీసులే కాకుండా సామాజిక అవసరాలకు ప్రాధాన్యతనిచ్చినట్లు పొంగులేటి వివరి ంచారు. వివాహ రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 'మినీ మ్యారేజ్ హాల్' ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గర్భిణీలు,బాలింతల కోసం ఫీడింగ్‌రూమ్స్,చిన్న పిల్లల కోసం క్రెచ్‌సదుపాయం,వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం, విశాలమైన వెయిటింగ్ ఏరియాలు. ఈ భవనాల నిర్మాణంతో పాటు ఐదేళ్ల నిర్వహణ బాధ్యతను కూడా సంబంధిత నిర్మాణ సంస్థలే చూసుకుంటాయని మంత్రి స్పష్టం చేశారు.రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో కూడా ఇలాంటి ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే తాలిమ్‌లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని.. వాటిని ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బుధవారం పటాన్‌చెరు–శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కన్‌స్ట్రక్షన్ నిర్మించే భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఇప్పటికే తీసుకొచ్చిన స్లాట్ బుకింగ్, ఈ–ఆధార్ సంతకం వంటి సౌకర్యాలు ప్రజల సమయాన్ని ఆదా చేస్తున్నాయని, ఈ సంస్కరణలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తాయని పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు

# లాభాల స్వీకరణతో నష్టాలు...



ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27) దేశ వృద్ధిరేటు అంచనాలను తగ్గించి, ద్రవ్యోల్బణ అంచనాను ఆర్‌బీఐ పెంచడంతో.. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో సూచీలు స్వల్ప నష్టాలతో ముగిశాయి. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, ఆసియా మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, అంతర్జాతీయ అనిశ్చితులు కూడా ఇందుకు తోడయ్యాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 56 పైసలు పెరిగి 95.18 వద్ద ముగిసింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు 1.83% నష్టంతో 93.20 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.43,000 కోట్లు తగ్గి రూ.461.60 లక్షల కోట్ల (4.84 లక్షల కోట్లు డాలర్ల)కు పరిమితమైంది. లాభాల్లో మొదలై.. ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 74,629.94 పాయింట్ల వద్ద లాభాల్లో (క్రితం ముగింపు 74,360.01) ఆరంభమైంది. ఆ తర్వాత నష్టాల్లోకి వచ్చిన సూచీ..

మళ్లీ కాసేపటికే లాభాల్లోకి వెళ్లింది. అనంతరం అమ్మకాల ఒత్తిడి తీవ్రం కావడంతో, మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోనే కదలాడింది. చివరకు 116.67 పాయింట్ల నష్టంతో 74,243.34 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 49.85 పాయింట్లు కోల్పోయి 23,366.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 23,282.65 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని; 23,516.35 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 532 పాయింట్లు; నిఫ్టీ 181పాయింట్లు నష్టపోయాయి. 13 మినహా నష్టాల్లో.. సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 13 మినహా మిగతావి నష్టపోయాయి. ట్రెంట్ 2.21%, టీసీఎస్ 1.85%, టాటా స్టీల్ 1.78%, ఎన్‌టీపీసీ 1.28%, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 1.2%, భారతీ ఎయిర్‌టెల్ 1.07% తగ్గాయి. హిందుస్థాన్ యునిలీవర్ 2.05%, అదానీ పోర్ట్స్ 1.82%, బజాజ్ ఫైనాన్స్ 1.75%, యాక్సిస్ బ్యాంక్ 1.66% పెరిగాయి.

# అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం..!

మార్కెట్ పల్స్ ఆర్బీఐ ద్రవ్య సమీక్ష, మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు, వర్షపాతం అంచనాలు కీలకం దేశీయ స్టాక్ మార్కెట్లను పశ్చిమాసియా సంక్షోభానికితోడు వర్షాభావ పరిస్థితుల భయాలు వెంటాడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అంచనాలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినా.. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే వీలుందన్న వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి మరి. ఈ కారణంగానే గత వారం చివరి రోజు ట్రేడింగ్‌లో సూచీలు భారీ నష్టాలకు లోనయ్యాయి. దీంతో అంతకుముందు వారంతో పోల్చితే గత వారం సెన్సెక్స్ 639.61 పాయింట్లు లేదా 0.84 శాతం పడిపోయి 74,775.74 దగ్గర నిలిచింది. నిఫ్టీ 171.55 పాయింట్లు లేదా 0.72 శాతం కోల్పోయి 23,547.75 వద్ద స్థిరపడింది. ఇక ఈ వారం ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష ఉన్నది. ఇందులో నిర్ణయాలు బ్యాంకింగ్, ఆటో, రియల్టీ షేర్లను ఎక్కువగా ప్రభావితం చేయనున్నాయి. విజృంభిస్తున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు కీలక వడ్డీరేట్లను పెంచితే సెల్లింగ్ ప్రెషర్ ఖాయమని చెప్పవచ్చు. తగ్గిస్తే పెట్టుబడులకు మద్దతు లభించినట్టే అనుకోవచ్చు. అలాగే మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు పెరిగితే క్రూడాయిల్ రేట్లు పరుగులు పెట్టే అవకాశాలున్నాయి. దీంతో చమురు, సహజ వాయువు ఆధారిత రంగాల్లో అమ్మకాల ఒత్తిడి తప్పదు. అయితే శాంతి స్థాపనకు అడుగులు పడితే మార్కెట్లు పుంజుకోవచ్చు. తగ్గే ముడి చమురు ధరలు ఇందుకు




దోహదం చేయగలవు. కానీ దేశీయ మార్కెట్లో పెరుగుతున్న పెట్రో ధరలు.. ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నాయి. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంక్ రెపో రేటు పెరుగుతుందన్న అంచనాలే గట్టిగా వినిపిస్తున్నాయి. కాగా, జనవరి-మార్చికిగాను ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాల ప్రభావం కూడా మార్కెట్ ట్రేడింగ్‌పై ఒకింత ఉండనున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపర్ల పెట్టుబడులు ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. ఇటీవలికాలంలో రూపీ వాల్యూ పెరుగుతుండటం ఒకింత సానుకూల అంశంగానే చెప్పుకోవచ్చు.

# ప్రపంచ అగ్రగామి 4 సంస్థల్లోకి టాటా మోటార్స్!



ఇటలీ ట్రక్కుల తయారీ సంస్థ 'ఇవెకో'ను కొనుగోలు చేయడం ద్వారా ప్రపంచంలో అగ్రగామి 4 వాణిజ్య వాహన తయారీ సంస్థల్లో ఒకటిగా టాటా మోటార్స్ నిలవనుందని కంపెనీ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు.గోవాలో జరిగిన టాటా మోటార్స్‌కమర్షియల్ వెహికల్స్ డీలర్ బిజినెస్ ప్లానింగ్ మీట్ 2026లో ఆయన ఈ వివరాలు వెల్లడించారు.

2017లోటాటా గ్రూప్ వార్షికాదాయం 100 బిలియన్ డాలర్లు (సుమారు రూ.9.50 లక్షల కోట్లు) అయితే.. ఇప్పుడు గ్రూప్ వాహన విభాగం ఒక్కటే 80 బి.డాలర్ల (రూ.7,60,000 కోట్లు) ఆ దాయాన్ని నమోదు చేస్తోందని, ప్రపంచవ్యాప్తంగా పోటీ ఇచ్చేలా కంపెనీ తయారైందని వెల్లడించారు. 'అంతర్జాతీయంగా అత్యంత ప్రభావవ ంతమైన వాణిజ్య వాహన సంస్థను నిర్మించనున్నాం.

ఇవెకో కొనుగోలు ద్వారా ప్రపంచ అగ్రగామి సంస్థల సరసన టాటా మోటార్స్ నిలుస్తుంది' అని చంద్రశేఖరన్ ధీమా వ్యక్తం చేశారు.

ఇవెకో కొనుగోలుకు సంబంధించి, నియంత్రణపరమైన అనుమతుల ప్రక్రియ నడుస్తోందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబరులో ఈ లావాదేవీ పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. దీని వల్ల అధునాతన అంతర్జాతీయ సాంకేతికతలు, విదేశీ మార్కెట్లు టాటాలకు అందుబాటులోకి వస్తాయి. రాబోయే అయిదేళ్ల పాటు బలంగా ఉన్న విభాగాల్లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంటూనే, కొత్తగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో అగ్రస్థానాన్ని దక్కించుకోవడంపై టాటా మోటార్స్ దృష్టి పెట్టనుంది. వచ్చే 3-4 ఏళ్లలో అమ్మకాల వృద్ధి ద్వారా, పలు మార్కెట్లలో కంపెనీ మరింత బలోపేతం కానుంది.

సాంకేతికత, ఆవిష్కరణల్లో అగ్రస్థానంలో కొనసాగడానికి టాటా మోటార్స్ పరిశోధన- అభివృద్ధిపై పెట్టుబడులు పెట్టనుంది. వాణిజ్య వాహన విభాగాల్లో విద్యుత్ మోడళ్లు తీసుకురావడం, హైడ్రోజన్‌తో నడిచే వాహనాలు సహా భవిష్యతరం ఇంజిన్లు అభివృద్ధి చేయడం, డిజిటలైజేషన్, ఏఐ ఆధారిత మార్పులపై దృష్టి పెట్టనుంది.

# ఇరాన్ పౌరుల కోసం విరాళాలు.. సౌదీలో ఇద్దరు భారతీయుల అరెస్ట్




ఇరాన్ పౌరులకు సాయం చేయబోయి ఇద్దరు భారతీయ సోదరులు విదేశంలో చిక్కుల్లో పడ్డారు. టెహ్రాన్ ఎంబసీకి విరాళం పంపడంతో వారిని సౌదీ అరేబియా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాకు చెందిన మహమ్మద్ జాఫర్ ఐదేళ్ల కిందట ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వలస వెళ్లాడు. కొన్నాళ్లకు అతడి సోదరుడు మహమ్మద్ రహీబ్‌ను కూడా తీసుకెళ్లాడు. ఇటీవల పశ్చిమాసియాలో యుద్ధం వేళ ఇరాన్ (×ఈఖఅ) పౌరులకు సాయం చేయాలని జాఫర్‌ను అతడి తల్లి కోరారు. దీంతో భారత్‌లోని ఇరాన్ దౌత్యకార్యాలయ బ్యాంకు ఖాతాకు అతడు 200 రియాల్స్ నగదును విరాళంగా ఇచ్చాడు. అయితే, ఆ డబ్బును తన సోదరుడు రహీబ్ ఫోన్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేశాడు.

ట్రంప్ వద్దన్నా.. ఆగని ఇజ్రాయెల్.. తగ్గని ఇరాన్ విషయం తెలుసుకున్న సౌదీ అరేబియా భద్రతా సిబ్బంది మార్చి 27న రహీబ్‌ను అరెస్టు చేసి విచారణ జరిపారు. మూడు రోజుల తర్వాత జాఫర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి వారు ఎక్కడున్నారో తెలియరాలేదు. దీంతో భారత్‌లోని వీరి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కేంద్రాన్ని సాయం కోరారు. తమ కుమారులను విడిపించాలనివిదేశాంగ శాఖను అభ్యర్థించారు. ఈ ఘటనపై రియాద్‌లోని భారత ఎంబసీ అధికారులు స్పందించారు. భద్రతా సంబంధిత వ్యవహారాల్లో జాఫర్, రహీబ్‌లను సౌదీ పోలీసులు అరెస్ట్ చేశారని, దీనిపై ఆ దేశ విదేశాంగ శాఖను సంప్రదిస్తున్నట్లు తెలిపారు.

# 200 ఏళ్ల క్రితం నీలి రంగులో సూర్యుడు..బయటపడిన రహస్యం

దాదాపు 200 సంవత్సరాల క్రితం సూర్యుడు నీలి రంగులో కనిపించాడు. అయితే, చాలా కాలంగా రహస్యంగ ఉన్న ఈ సైన్స్ దృగ్విషయాన్ని శాస్త్రవేత్తలు ఛేదించారు. 1831లో భూమిపై సంభవించిన భారీ అగ్నిపర్వత విస్ఫోటమే ఇందుకు కారణమని వారు తేల్చారు. అగ్నిపర్వతం పేలుడు నుంచి ఎగసిపడిన సల్ఫర్ డయాక్సైడ్ భూ వాతావరణంలోకి ప్రవేశించి భారీగా విస్తరించి మేటలు వేసిందని, అందుకే భూమి నుంచి చూస్తే సూర్యుడు నీలి రంగులో కనిపించాడని శాస్త్రవేత్తలు తేల్చారు. అగ్నిపర్వతం విస్ఫోటం కారణంగానే ఆ ఏడాది భూగ్రహంపై వాతావరణం చల్లబడిందని, విచిత్రమైన కొన్ని మార్పులు సంభవించాయని వారు వివరించారు. ఈ మేరకు 'ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్‌అకాడమీ ఆఫ్ సైన్సెస్' (పిఎన్ఎఎస్) జర్నల్‌లో ఒక అధ్య యనం ప్రచురితమైంది. స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ ఆండ్రూస్ శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ విషయాలను నిర్ధారిం చారు. 1831లోవాతావరణ రికార్డులు అన్నింటినీ విస్తృతంగా విశ్లేషిం చిన తరువాత వారు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అగ్నిపర్వతం నుంచి, మంచు అంతర్భాగం నుంచి సేకరించిన రెండు బూడిదల ను ల్యాబ్‌లో కలిపి విశ్లేషించగా అసలు విషయం బయటపడిందని అధ్యయ న సహరచయిత విల్ హచిసన్ తెలియజేశారు. సూర్యుడు నీలి రంగులో



కనిపించడానికి కారణాన్ని తెలుసుకున్నామని ఆయన చెప్పారు. కాగా, ప్రస్తుతం రష్యా, జపాన్ మధ్య వివాదాస్పద భూభాగంలో ఉన్న సీముషీర్ ద్వీపంలోని 'జవారీట్స్కీ' అనే అగ్నిపర్వతం 1831లో పేలింది. ఆ ప్రకృతి విపత్తుకు సంబంధించిన వివరాలను ఎవరూ రాతపూర్వకంగా నమోదు చేయలేదు. విస్ఫోటం సంభవించిన ద్వీపం చాలా దూరంలో ఉండడం, ఆ ప్రాంతంలో జనావాసాలు కూడా లేకపోవడతో ఆ రోజుల్లో ఎవరూ అంతగా పట్టించుకోలేదు.

# మైక్ కిందపడేసి.. ఇంటర్వ్యూ నుంచి వెళ్లిపోయిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనవ్యవహారశైలితో తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బహిరంగంగా తన అసహనాన్ని వ్యక్తంచేసిన ఆయన.. మైక్ తీసి కిందపడేశారు. ఇక చాలు అంటూ బయటకు వెళ్లిపోయారు. మీట్ ది ప్రెస్ ఇంట ర్వ్యూలో భాగంగా ఇరాన్ యుద్ధం ట్రంప్‌నకు ప్రశ్నలు ఎదుర య్యాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న చర్చలు ఎక్కడివరకు వచ్చాయని హోస్ట్ అడిగారు. అలాగే గత ప్రభుత్వం అన్యాయంగా పలువురిని లక్ష్యంగా చేసుకుందని ఆరోపిస్తూ.. వారికి పరిహారం ఇచ్చే ఉద్దేశంతో ప్రతిపాదించిన యాంటీ వెపనైజేషన్ స్కీమ్‌ను గురించి ప్రశ్నించారు. ఈ చర్చ సందర్భంగా మాజీ అధ్యక్షుడు జో బైడెన్, మీడియాపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. అలాగే 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ తాను చేసిన ఆరోపణ లను సమర్థించుకున్నారు. అయితే వీటన్నింటికి ఆధారాలు చూపించా లంటూ హోస్ట్ క్రిస్టెన్ వెల్కర్ పదేపదే అడిగారు. దీంతో ట్రంప్ సహనం కోల్పోయారు.



ట్రంప్ వద్దన్నా.. ఆగని ఇజ్రాయెల్.. తగ్గని ఇరాన్ "చాలా ఆధారాలున్నాయి. ఆ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. మళ్లీ ఇప్పుడు కాలిఫోర్నియాలో జరుగుతోన్న మేయర్ ఎన్నికల్లోనూ అదే జరుగుతో ంది. ఓటింగ్ పూర్తయినా కౌంటింగ్ ఆలస్యమవుతుండటం ఇందుకు నిదర్శనం" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు.

# బక్కచిక్కిన రూపాయికి ఆర్‌బీఐ చికిత్స



"ఈ సారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండొచ్చన్న అంచనాలు నిజమైతే గ్రామీణ గిరాకీ, ప్రైవేటు వినియోగంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీన్ని తగ్గించడానికి చర్యలు తీసుకున్నా, ఇంధనం - ఇతర ముడిపదార్థాల ధరలు పెరుగుతున్నందున ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం పడొచ్చు. అవసరమైన వస్తువులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నా, వ్యయాలు అధికమవుతున్నాయి. మొత్తం మన వ్యవస్థపై ప్రభావం ఎంత ఉంటుందనేది, ఇరాన్ యుద్ధం ఎంత కాలం కొనసాగుతుందనే దానిపై ఆధారపడి ఉంది." ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అంచనాలకు తగినట్లుగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) కీలక రెపో రేటును యథాతథంగా కొనసాగించింది. పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతూనే ఉన్నందున, వృద్ధిరేటు, ద్రవ్యోల్బణానికి ఇబ్బందులు తలెత్తవచ్చన్న అంచనాల మధ్య రూపాయికి మద్దతునివ్వాలని నిర్ణయించింది. ఇందు కోసం విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి పలు చర్యలను ప్రకటించింది. 11 నెలల పాటు దిగుమతులకు సరిపడా విదేశీ మారకపు నిల్వలు ఉన్నట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది. అంతర్జాతీయ పరిస్థితుల వల్లే.. బ్యాంకులు ఆర్‌బీఐ వద్ద తీసుకునే రుణాలకు వర్తించే వడ్డీ రేటు అయిన రెపో రేటును 5.25% వద్దే కొనసాగించాలని పరపతి విధాన కమిటీ(ఎమ్‌పీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించింది. తటస్థ ధోరణినీ కొనసాగించింది. వడ్డీ రేట్లను సవరించకపోవడం ఇది వరుసగా మూడోసారి. 'అంతక్రితం సంక్షోభాలతో పోలిస్తే, ఈసారి భారత్ బలమైన స్థూల ఆర్థిక మూలాలతోనే అంతర్జాతీయ అనిశ్చితిని ఎదుర్కొంటోంది. అయితే ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే కమొడిటీ ధరలు, సరఫరా ఆటంకాలు పెరిగి ఆర్థిక వృద్ధి అంచనాలపై ప్రభావం చూపగలవ'ని శుక్రవారం విధాన నిర్ణయాల ప్రకటనల సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ పరిస్థితులు రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నాయని కమిటీ గుర్తించింది. అందుకే మరింత స్పష్టత వచ్చేవరకు రేట్ల సవరణ విషయంలో వేచిచూడాలని నిర్ణయించారు. ఆహార ధరలు పెరగొచ్చు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు స్తబ్దుగానే ఉన్నా, పెరుగుతున్న వ్యయాలు కాస్తా వేతనాలు, ద్రవ్యోల్బణ అంచనాలపై ప్రభావం చూపొచ్చు. సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదు కావొచ్చన్న అంచనాలు (ఎల్ నినో) నిజమైతే.. రాబోయే నెలల్లో ఆహార ధరలు పెరగొచ్చని ఆర్‌బీఐ పేర్కొంది. 2026-27లో జీడీపీ 6.6 శాతమే! ప్రస్తుత ఆర్థిక సంవత్సర జీడీపీ వృద్ధి అంచనాలను 6.6 శాతానికి ఆర్‌బీఐ సవరించింది. వృద్ధిరేటు 6.9 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2025-26కు అంచనా వేసిన 7.6 శాతంతో పోల్చినా ఇది తక్కువే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణ అంచనాను 5.1 శాతానికి పెంచింది. మూడో త్రైమాసికంలో ధరలు నెమ్మదించడానికి ముందు 5.9 శాతానికీ చేరొచ్చని అభిప్రాయపడింది.

# అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం

"పెట్టుబడిదారి వ్యవస్థ అంతులేనిలాభాల కోసం ఆయుధాలను తయారుచేస్తుంది. వాటితో పాటు శవపేటికలు కూడా అమ్ముడు పోవాలని చూస్తుంది. అందులో కూడా లాభాలు గడించాలని యుద్ధాలను తెచ్చిపెడుతుంది" అంటాడు కార్ల్‌మార్క్స్. సామ్రాజ్యవాదుల రక్తపిపాస, పెట్టుబడి లాభాపేక్ష లేకుండా మానవాళి చరిత్రలో జరిగే యుద్ధాలు దాదాపు అరుదు. ఈ యుద్ధజ్వాలల్లో సామాన్యులే సమిధలవుతారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ మీద దాడులు చేయడాన్ని చెప్పవచ్చు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకు తీవ్రమవుతున్నాయి. గంటగంటకూ పరిస్థితి మారిపోతుంది. యుద్ధోన్మాదంతో చెలరేగుతున్న అమెరికా, ఇజ్రాయిల్‌ను నియంత్రించేందుకు ఇరాన్ ప్రతిఘటన దాడులు చేస్తోంది. ఈ సందర్భంగా ఎప్పుడు ఏ యుద్ధం వచ్చినా గుర్తుకు వచ్చే కవిత- "యుద్ధం ముగుస్తుంది. నాయకులు షేక్‌హాండ్స్ ఇచ్చుకుంటారు. నవ్వుతూ ఫొటోలు దిగుతారు. ఒక ముసలితల్లి అమరుడైన యుద్ధవీరుడి కోసం ఎదురుచూస్తుంది. ఒక వివాహిత తనభర్త కోసం ఎదురుచూస్తోంది. పిల్లలు వీర యోధుడైన తమ తండ్రి కోసం ఎదురుచుస్తారు. మన దేశాన్ని ఎవరు అమ్మారో నాకు తెలియదు. కానీ, దీని మూల్యం చెల్లించే వారిని మాత్రం నేను చూశాను" మహమ్మద్ డార్విస్ (పాలస్తీనా కవి) స్వప్నాలు ఛిద్రమై? బతుకులు అస్తవ్యస్తమై? శిథిలమై? రోడ్డున పడ్డ బాధితులు ఎందరో! ఇంత జరిగినా కూడా మానవాళికి ముప్పు తొలగిందా? అంటే లేదనే చెప్పాలి. సామ్రాజ్యవాదం బరితెగింపే దీనికి కారణం. వ్యక్తిగత లాభాపేక్షతో, యుద్ధాలను తెచ్చిపెట్టుకొని, ఎన్నో ఏళ్లుగా మానవుడు సాధించిన ప్రగతి,నాగరికతలను మన చేతులతో మనమే నాశనం చేసుకుంటున్నాం. అణుబూచిని కారణంగా చూపి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమైనీ ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, రక్షణ మంత్రి, మరో 44 మంది ఆర్మీ కీలక అధికారులు మరణించారు. ప్రతిగా ఆత్మ రక్షణలో భాగంగా ఇరాన్ అమెరికా, ఇజ్రాయిల్ పశ్చిమాసియాలోని సైనిక స్థావరాలపై భీకర దాడులు జరిపింది. దీంతో ప్రపంచమంతా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.శాంతి ఒప్పందాలు జరగని పక్షములో ప్రపంచం మరో పెనుముప్పును ఎదుర్కొక తప్పదు. ఇప్పటికే పచ్చిమాసియా అగ్నిగుండంగా మారింది. అమాయక ప్రజలు ముఖ్యంగా పసిపిల్లలు ఈ యుద్ధంలో చనిపోతున్నారు. ఇప్పటివరకు ఈ రెండేళ్లలో ఇజ్రాయిల్ మధ్య ప్రాచ్యంలోని వివిధ దేశాలపై వేల సంఖ్యలో దాడులు చేసింది. అమెరికా గత 132 సంవత్సరాలుగా ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ 'వస్తాదు'గా తయారై ఆధిపత్యం ప్రదర్శిస్తున్నది. భద్రత,స్వేచ్ఛ పేరుతో ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకుని, ఆ దేశాలలో తమను వ్యతిరేకించే పాలకులను తొలగించడంతో పాటు, ఆ దేశాల్లో కల్లోలాలు సృష్టిస్తున్నది.2025లో వెనిజులా అధ్యక్షుడిని ఖైదు చేయటం వరకు అదే ధోరణి. అదే బలుపు.

అదే ఆధిపత్యం. 1893లో హవాయిలో రాచరికాన్ని కూలదోయటం మొదలు 2023లో ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను పదవి నుండి తొలగించి, చంపటం, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, పాలస్తీనా పరిణామాలు మొత్తంగా అమెరికా ఇతర దేశాలలో సైనికు జోక్యం చేసుకున్న సందర్భాలు 150కి పైగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కన్ను పశ్చిమాసియాపై పడింది. అక్కడ ఉన్న చమురు, ఇతర వనరులు దోచుకోవటం లక్ష్యంగా పెట్టుకొని, పశ్చిమ ఆసియాలో తన కీలుబొమ్మ దేశంగా పాలస్తీనా భూభాగాలను ఆక్రమించి, 1948లో ఇజ్రాయిల్ అనే 'టెర్రరిస్ట్' దేశాన్ని ఏర్పాటు చేసింది. అప్పటినుండి పశ్చిమ ఆసియాలో రక్తపాతం సృష్టిస్తున్నది. పాలస్తీనాలో జాతి హననానికి కూడా కారణమైంది. ఇది అమెరికా రక్తచరిత్ర. పశ్చిమాసియాలో ముడి చమురు,ఆయిల్, గ్యాస్ లాంటి ఖనిజ వనరులు కలిగి ఉండటం, మంచి రవాణా మార్గాలు ఉండటం కారణంగా, ఈ ప్రాంతం ప్రపంచంలోకెల్లా అతిపెద్ద మార్కెట్‌గా ఎదిగింది. ఎగుమతి దిగుమతులకు, ప్రపంచ వాణిజ్యానికి ఆయువుపట్టుగా ఉంది.

# ఈ సంకేతాలను నిర్లక్ష్యం చేయకండి.....!




రక్తపోటు అకస్మాత్తుగా 200 దాటితే అది ప్రాణాంతకమైన 'హైపర్‌టెన్సివ్ క్రైసిస్' కావచ్చు. ఈ స్థితిలో గుండె, మెదడు, మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. సాధారణంగా రక్తపోటు 120/80 ఎఎఊణ

ఉంటే దానిని ఆరోగ్యకరమైన స్థాయిగా పరిగణిస్తారు. కానీ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఒత్తిడి కారణంగా చాలా మందిలో బీపీ స్థాయిలు అదుపు తప్పుతున్నాయి. ఒకవేళ మీ రక్తపోటు అకస్మాత్తుగా 200 దాటితే, వైద్య పరిభాషలో దీనిని 'హైపర్‌టెన్సివ్ క్రైసిస్' అని పిలుస్తారు.

ఇది అత్యంత ప్రమాదకరమైన స్థితి. ఈ సమయంలో శరీరంలోని కీలక అవయవాలైన గుండె, మెదడు, మూత్రపిండాలకు తక్షణమే నష్టం జరిగే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెదడు గుండెపై తీవ్ర ప్రభావం అధిక రక్తపోటు నేరుగా మెదడులోని రక్తనాళాలపై ఒత్తిడిని పెంచుతుంది. బీపీ 200 దాటినప్పుడు మెదడులోని సున్నితమైన రక్తనాళాలు చిట్లిపోయే ప్రమాదం ఉంది, ఇది తక్షణమే పక్షవాతానికి దారితీస్తుంది. బాధితులు ఈ సమయంలో తీవ్రమైన తలనొప్పి, కళ్ళు తిరగడం, దృష్టి మసకబారడం లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలను ఎదుర్కొంటారు. అదేవిధంగా, రక్తాన్ని పంప్ చేయడానికి గుండెపై విపరీతమైన భారం పడుతుంది. ఇది గుండె కండరాలను బలహీనపరిచి, అకస్మాత్తుగా గుండెపోటు వచ్చేలా చేస్తుంది. సకాలంలో స్పందించకపోతే ఈ నష్టం శాశ్వతంగా మిగిలిపోయే అవకాశం ఉంది. అవయవాల వైఫల్యం.. అధిక రక్తపోటు కేవలం గుండె, మెదడుకే పరిమితం కాదు. ఇది మూత్రపిండాలలోని చిన్న రక్తనాళాలను దెబ్బతీస్తుంది, దీనివల్ల కిడ్నీలు ఫిల్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేసి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. అలాగే కళ్ళలోని నరాలు దెబ్బతినడం వల్ల అకస్మాత్తుగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే అధిక రక్తపోటును 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తారు. బయటకు ఎలాంటి తీవ్రమైన లక్షణాలు కనిపించకపోయినా, లోపల అవయవాలు క్షీణిస్తూ ఉండవచ్చు. ముఖ్యంగా బీపీ 200 దాటినప్పుడు శరీరం ఇచ్చే ప్రతి హెచ్చరికను గమనించడం ముఖ్యం. అత్యవసర సమయంలో ఏం చేయాలి? ఒకవేళ మీ ఇంట్లో ఎవరికైనా రక్తపోటు 200 లేదా అంతకంటే ఎక్కువ నమోదైతే, వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాలి. సొంతంగా మందులు వేసుకోవడం లేదా ఇంటి చిట్కాలు పాటించడం వంటి పొరపాట్లు అస్సలు చేయవద్దు. బాధితుడిని ప్రశాంతంగా ఉంచడానికి ప్రయత్నించండి ఎక్కువ కదలికలు లేకుండా చూడండి. తక్షణ వైద్య సహాయం అందడం వల్ల రక్తపోటును క్రమంగా తగ్గించి అవయవాలు దెబ్బతినకుండా కాపాడవచ్చు. సాధారణ రక్త పరీక్షలు, క్రమం తప్పకుండా బీపీ చెక్ చేసుకోవడం ద్వారా ఇటువంటి అత్యవసర పరిస్థితులు రాకుండా నివారించవచ్చు.

# ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని శాసిస్తాయా..!

ఆధునిక జీవనశైలిలో ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి పెరిగిపోయిన తర్వాత రకరకాల ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యాన్ని శాసిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఒక హాట్ డాగ్ తింటే మనిషి ఆయుష్షు 36 నిమిషాలు తగ్గుతుందనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. వినడానికి ఇది కొంచెం ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ మిచిగాన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చేసిన ఒక లోతైన అధ్యయనం ఈ సంచలన విషయాలను వెల్లడించింది. మన నోటికి రుచిగా అనిపించే జంక్?ఫుడ్? మన శరీరంలోని అంతర్గత వ్యవస్థను ఎలా దెబ్బతీస్తాయో తాజా పరిశోధన స్పష్టం చేస్తోంది. కేవలం భయం పుట్టించడం కోసమే కాకుండా మనం తీసుకునే ఆహారం పట్ల అవగాహన పెంచడానికి ఈ గణాంకాలు ఎంతగానో తోడ్పడతాయి. నేచర్ ఫుడ్ పత్రికలో ప్రచురితమైన ఈ పరిశోధన ప్రకారం హాట్ డాగ్స్, బేకన్ ఇంకా సాసేజ్ వంటి ప్రాసెస్ చేసిన మాంసాలు ఆరోగ్యానికి అత్యంత హానికరమని తేలింది. కోసం సోడియం అంటే ఉప్పును, రకరకాల కొవ్వులను ఇంకా కొన్ని రకాల రసాయనాలను అధిక మొత్తంలో ఉపయోగిస్తారు. ఇవి రక్తపోటును పెంచడమే కాకుండా గుండె జబ్బులు, క్యాన్సర్ ఇంకా మధుమేహం వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పును వేగవంతం చేస్తాయి.



# ఏ నూనె ఆరోగ్యానికి మంచిది....?



మన వంటకాల్లో నూనె వాడకం రుచిని పెంచినప్పటికీ, అది మోతాదు మించితే ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది. ఐసీఎంఆర్ మార్గదర్శకాల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 20 మిల్లీలీటర్లకు మించి నూనె వాడకూడదు. ముఖ్యంగా మరిగించిన నూనెను పదే పదే వాడటం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రిఫైన్డ్ నూనెల కంటే గానుగ నూనెలు శ్రేయస్కరమని, విభిన్న రకాల నూనెలను మారుస్తూ వాడటం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు సూచిస్తున్నారు. సరైన మోతాదు, నాణ్యమైన నూనె ఎంపికే ఆరోగ్యానికి రక్షణ కవచం. మన భారతీయ వంటకాల్లో నూనె అనేది విడదీయలేని భాగం. ఉదయం టిఫిన్ నుండి రాత్రి భోజనం వరకు ప్రతి దశలోనూ నూనెను విరివిగా ఉపయోగిస్తాం. అయితే, రుచి కోసం మనం వాడుతున్న అధిక నూనె మన ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా దేశంలో ఒక్కో వ్యక్తి ఏడాదికి సగటున 23.5 లీటర్ల నూనెను వాడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# కొబ్బరినీరు తెగ తాగేస్తున్నారా...?



దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్న వేళ, దాహార్తిని తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రకృతి సిద్ధమైన పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో కొబ్బరి నీరు వేసవిలో అత్యంత ప్రాచుర్యం పొందిన సూపర్‌డ్రింక్ గా మారింది. సహజ ఎలక్ట్రోలైట్స్, శరీరానికి తక్షణ శక్తినిచ్చే గుణాలు ఉండటంతో ఫిట్‌నెస్ ప్రేమికుల నుండి సామాన్యుల వరకు అందరూ దీనిని అమృతంలా భావిస్తారు. చక్కెరతో కూడిన సాఫ్ట్ డ్రింక్స్‌కు ప్రత్యామ్నాయంగా ఇది అత్యుత్తమ ఎంపిక అనడంలో సందేహం లేదు. కొబ్బరి నీటిలో సుమారు 95 శాతం నీటితో పాటు పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చెమట ద్వారా కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడానికి సహాయపడతాయి. అయితే, అతిగా తాగడం వల్ల రక్తంలో పొటాషియం స్థాయిలు విపరీతంగా పెరిగి 'హైపర్‌కలేమియా' అనే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల కండరాల బలహీనత, గుండె కొట్టుకోవడంలో వేగం తగ్గడం లేదా పెరగడం వంటి అసమానతలు తలెత్తుతాయి. తీవ్రమైన సందర్భాల్లో ఇది గుండెపోటుకు కూడా దారితీయవచ్చు.

అందుకే కొబ్బరి నీటిని మితంగా తీసుకోవడం ప్రాణావసరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊూ) ప్రకారం, సాధారణ మంచి నీరే ప్రాథమిక హైడ్రేషన్ మూలంగా ఉండాలి తప్ప, కేవలం ఎలక్ట్రోలైట్ పానీయాలపైనే ఆధారపడకూడదు. అయితే, సహజ సిద్ధమైనది కదా అని అమితంగా కొబ్బరి నీరు తాగడం వల్ల ఊహించని ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఎలాబడితే అలా తినడం కాదు....



అరటిపండులో పోషకాలు మెండుగా ఉన్నాయి.. అందుకే.. అరటిపండును సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు. ఇది ఏడాది పొడవునా లభిస్తుంది.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పిల్లలు, పెద్దలు అరటిపండ్లను ఇష్టంగా తింటారు. అయితే.. ఎల్లప్పుడూ అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటిపండులో పోషకాలు మెండుగా ఉన్నాయి.. అందుకే.. అరటిపండును సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు. ఇది ఏడాది పొడవునా లభిస్తుంది.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పిల్లలు, పెద్దలు అరటిపండ్లను ఇష్టంగా తింటారు. అయితే.. ఎల్లప్పుడూ అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందువల్ల, అరటిపండ్లు ఎప్పుడు తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. చాలా మందికి అరటిపండ్లు ఎప్పుడు తినాలో తెలియదు. అరటిపండులో ఇందులో పొటాషియం.. విటమిన్ :6, విటమిన్ అ, ఫైబర్, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఒక మీడియం అరటిపండులో సుమారు 100-110 కేలరీలు, 93శాతం కార్బోహైడ్రేట్లు ఉంటాయని డైటీషియన్లు చెబుతున్నారు. అల్పాహారంతోపాటు: ఖాళీ కడుపుతో కంటే ఓట్స్, గంజి లేదా పాలతో అరటిపండు తినడం మంచిది. దీనిలోని ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది.. ఇది మీ జీవక్రియను పెంచుతుంది. వ్యాయామానికి ముందు: వ్యాయామానికి 30 నిమిషాల ముందు అరటిపండు తినడం.. ద్వారా తక్షణ శక్తిని పెంచుతుంది. ఇది కండరాల తిమ్మిరిని నివారిస్తుంది. సాయంత్రం స్నాక్‌లా: భోజనం, రాత్రి భోజనం మధ్య ఆకలి తగ్గినప్పుడు అరటిపండ్లు ఆరోగ్యకరమైన ఎంపిక. అవి జంక్ ఫుడ్ కోరికలను తగ్గించడంలో సహాయపడతాయి. ఖాళీ కడుపుతో: ఇందులో అధిక మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.. ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో కాల్షియం-మెగ్నీషియం సమతుల్యత దెబ్బతింటుంది. రాత్రిపూట: అరటిపండ్లు చల్లదనాన్ని కలిగి ఉంటాయి. ఇది కఫం, దగ్గు లేదా జలుబు సమస్యను పెంచుతుంది. పడుకునే ముందు: ఇది జీర్ణం కావడానికి కష్టంగా ఉంటుంది. కడుపులో భారమైన అనుభూతిని కలిగిస్తుంది. శక్తిని పెంచుతుంది: అరటిపండ్లలో కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెరలు (సుక్రోజ్, ఫ్రక్టోజ్ మరియు గ్లూకోజ్) సమృద్ధిగా ఉంటాయి. అందుకే అథ్లెట్లు వ్యాయామానికి ముందు లేదా తర్వాత అరటిపండ్లు తినడానికి ఇష్టపడతారు.

# పాలతో వీటిని కలుపుకొని తాగితేదిమ్మతిరిగే ప్రయోజనాలు



పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12, పొటాషియం, భాస్వరం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మనకు శక్తిని అందించేందుకు దోహదపడుతాయి. అయితే పాలలో కొన్ని పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల మీరు రెట్టింపు శక్తిని పొందవచ్చు. జిమ్‌కు వెళ్లే వాళ్ల శక్తినికి పెంచుకోవాలనుకునే వారికి ఇది ఉత్తమం ఉండొచ్చు. కాబట్టి పాలలో కలపుకొని తీసుకోవాల్సి ఆహారాలు ఏవో తెలుసుకుందాం పదండి. పాలు మన రోజువారీ ఆహారంలో కీలక పాత్రను పోషిస్తాయి.

# రోజులో ఒక వ్యక్తి ఎంత నెయ్యి తీసుకోవాలి?



గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. నెయ్యి, నూనె లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణంగా భావిస్తారు. ఈ రెండూ భారతీయ ఆహారంలో అత్యంత ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారు. భారతీయ వంటశాలలలో నెయ్యి, నూనె రెండూ మూడు భోజనాలలో ఉపయోగిస్తారు. ప్రతి ఇంట్లో వంట కోసం నూనెను ఉపయోగిస్తారు. రోటీ, కూరగాయలు, పప్పులకు కూడా నెయ్యిని కలుపుతారు. కొంతకాలం పాటు వాణిజ్య నెయ్యిని హానికరమని ప్రజలు భావిస్తారు. కానీ ఇంట్లో తయారుచేసిన దేశీ నెయ్యి చాలా ఆరోగ్యకరమైనదని ప్రజలు భావిస్తారు. దానిని వారి ఆహారంలో విస్తృతంగా ఉపయోగిస్తారు. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన నెయ్యి, నూనె పరిమాణం గురించి చర్చించారు. సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకుంటారని, పుట్టినరోజు, వివాహం లేదా ఒక కార్యక్రమాల్లో వీటి వాడకం ఎక్కువగా ఉంటుందన్నారు. గతంలో ప్రత్యేక సందర్భాలలో సంవత్సరానికి ఐదు నుండి ఆరు సార్లు మాత్రమే వేయించిన ఆహారాన్ని తినేవారు. ఇతర రోజులలో, ప్రజలు సాత్విక లేదా పచ్చి ఆహారాన్ని తినేవారు. నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు పెరిగిపోయాయని అన్నారు. దేశీ నెయ్యి, కూరగాయల నూనె మంచివని, కానీ అవి హైడ్రోజనేటెడ్ కాకపోతే మాత్రమే అని డాక్టర్ వివరించారు. ఏదైనా నూనెను హైడ్రోజనేషన్ చేయడం వల్ల ధాన్యంలా, తెల్లగా మారుతుంది. ఇది అనారోగ్యకరమైనది. డాక్టర్ ప్రవీణ్ చంద్ర ప్రకారం, మీరు రోజంతా 1 నుండి 2 టీస్పూన్ల నెయ్యిని తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక టీస్పూన్ నెయ్యి, ఒక టీస్పూన్ నూనె. కూరగాయల నూనెలు ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెలు హానికరమైనవి. ఎందుకంటే అవి అధిక మొత్తంలో సంతృప్త కొవ్వును కలిగి ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు.


# తులసి.. ప్రకృతి ప్రసాదించిన అద్భుతవరం




తులసి మొక్క. దాని ఆకులు, కాండం, వేరు భాగాలతో సహా ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంది. ఇది కేవలం ఒక మొక్క మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి ఒక వరం. తులసి ఒక అడాప్టోజెన్ వలె పనిచేస్తుంది. ఇది శరీరాన్ని ఒత్తిడికి అనుగుణంగా మార్చుకోవడానికి.. మానసిక సమతుల్యతను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. తులసి మొక్కలో పోషకాలతోపాటు అపారమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. హిందూ సంస్కృతిలో పవిత్రమైనదిగా పూజిస్తారు. తులసి ఆకులు, కాండం, వేరుతో సహా అన్ని భాగాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తులసిని అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు.. ఇది మీ శరీరం ఒత్తిడికి అనుగుణంగా, మానసిక సమతుల్యతను ప్రోత్సహించే ఒక సహజ పదార్థం. శరీరం సాధారణ స్థితికి తీసుకు రావడానికి సహాయపడే ప్రత్యేకమైన మూలికల మొక్కగా అభివర్ణిస్తారు.. ఆధునిక జీవనశైలిలో పెరిగిన ఒత్తిడిని తగ్గించడంలో ఇది చాలా సహాయపడుతుంది. అందుకే.. దీనిని ఔషధ గుణాలకు నిలయంగా పేర్కొంటారు.. ఉదయాన్నే తులసి ఆకులు రెండు తిన్నా.. టి లేదా కషాయం తాగినా మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.. తులసిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి, హానికరమైన విష రసాయనాల నుండి రక్షిస్తాయి. కొన్ని పరిశోధనల ప్రకారం.. తులసి క్యాన్సర్ కణాల పెరుగుదలను తగ్గించడం ద్వారా క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. తులసి సారం గాయాలను వేగంగా నయం చేయగలదని, వాటి బలాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, శోథ నిరోధక, అనాల్జెసిక్ (నొప్పి నివారణ) లక్షణాలతో, ఇది అంటువ్యాధులకు, గాయాలకు వ్యతిరేకంగా సమర్థవంతంగా పోరాడుతుంది. నోటి పూతలు, కెలాయిడ్లు, పెరిగిన మచ్చలు, మొటిమలను కూడా నివారించడంలో తులసి తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణలో తులసి కీలక పాత్ర పోషిస్తుంది. ప్రీ-డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి, తులసి మొక్కలోని పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది బరువు పెరుగుట, అధిక ఇన్సులిన్, అధిక కొలెస్ట్రాల్, ఇన్సులిన్ నిరోధకత, రక్తపోటును తగ్గించడంలో కూడా దోహదపడుతుంది. తులసి జీవక్రియ ఒత్తిడిని లక్ష్యంగా చేసుకుంటుంది.. తద్వారా బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం ద్వారా హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తులసిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఒత్తిడి, ఆందోళన, మంటను ఎదుర్కోవడానికి సహాయపడతాయి. ఆర్థరైటిస్ లేదా ఫైబ్రోమయాల్జియా వంటి కీళ్ల నొప్పులతో బాధపడేవారికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. తులసి కడుపుకు సహజ రక్షణను అందిస్తుంది, ఆమ్లత్వాన్ని తగ్గించి, శ్లేష్మ స్రావాన్ని పెంచుతుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆస్తమా, బ్రాంకైటిస్, జలుబు, దగ్గు, ఫ్లూ, గొంతు నొప్పి వంటి శ్వాసకోశ వ్యాధుల నుండి ఉపశమనం పొందడంలో తులసి అద్భుతంగా పనిచేస్తుంది. రెగ్యులర్ తులసి వినియోగం తలనొప్పి నుండి ఉపశమనం, ఆందోళన, నిరాశ తగ్గింపు, మంచి నిద్రకు దారితీస్తుంది. అజీర్ణం, పేగు పరాన్నజీవులు, అల్సర్లు, వాంతులు, ఇతర గ్యాస్ట్రిక్ సమస్యలకు చికిత్స చేయడానికి కూడా తులసిని ఉపయోగిస్తారు. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పిని తగ్గించడంలో, వాటిని నివారించడంలో ఇది సహాయపడుతుంది.

# అరుణాచలం టోపీ అమ్మ గురించి తెలుసా?

## ముట్టుకుంటే నిజంగానే పాపాలు పోతాయా?



అరుణాచలం వెళ్లాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఆ అరుణా చల శివయ్య పిలుపు లేనిదే, ఆయనను దర్శించుకోలేరు అని అంటారు కొందరు. అందుకే చాలా మంది ఆయన పిలుపు కోసం ఎంతగానో ఎదురు చూస్తుంటారు. అయితే అరుణా చలం అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది గిరి ప్రదక్షిణ. ఇక ఈ గిరి ప్రదక్షిణ చేస్తున్న సమయంలో చాలా మంది టోపీ అమ్మ దర్శన భాగ్యం కలగాలి అనుకుంటారు. మరి అసలు ఈ టోపీ అమ్మ ఎవరు. ఈమెను ముట్టుకుంటే పాపాలు పోతాయంటారు.. నిజమేనా? దీనికి సంబంధించిన పూర్తి సమాచారం ఇప్పుడు మనం తెలుసుకుందాం. అరుణాచలం అదొక మహాపుణ్యక్షేత్రం. ఇక్కడ నిత్యం భక్తులతో ఆలయం కలకలలాడుతుంది. ముఖ్యంగా పౌర్ణమి రోజు ఆలయంలో సందడి ఎక్కువగా ఉంటుంది. ఇక ఆ మహాపరమేశ్వరుడే పర్వతంగా కొలువుదీరాడు, అరుణాచల పర్వతాన్నే శివ స్వరూపంగా భావించి, పూజిస్తారు. నిత్యం ఆ పర్వతం చుట్టూ వేలమంది భక్తులు దాదాపు 14 కిలోమీటర్లు గిరిప్రదక్షణ చేస్తారు. తమిళనాడు రాష్ట్రాలోని తిరువణ్ణామలై నగరంలో అరుణాచలం కొండ వద్ద శివుడు అగ్ని లింగం రూపంలో దర్శనం ఇస్తాడు. అరుణాచలం అదొక మహాపుణ్యక్షేత్రం. ఇక్కడ నిత్యం భక్తులతో ఆలయం కలకలలాడుతుంది. ముఖ్యంగా పౌర్ణమి రోజు ఆలయంలో సందడి ఎక్కువగా ఉంటుంది. ఇక ఆ మహాపరమేశ్వరుడే పర్వతంగా కొలువుదీరాడు, అరుణాచల పర్వతాన్నే శివ స్వరూపంగా భావించి, పూజిస్తారు. నిత్యం ఆ పర్వతం చుట్టూ వేలమంది భక్తులు దాదాపు 14 కిలోమీటర్లు గిరిప్రదక్షణ చేస్తారు. తమిళనాడు రాష్ట్రాలోని తిరువణ్ణామలై నగరంలో అరుణాచలం కొండ వద్ద శివుడు అగ్ని లింగం రూపంలో దర్శనం ఇస్తాడు.



ఇక అరుణా చలం వెళ్లిన ప్రతి ఒక్కరూ గిరి ప్రదక్షిణ చేయకుండా మాత్రం ఉండలేరు. అయితే చాలా మంది ఈ గిరి ప్రదక్షిణ చేసే సమయంలో టోపీ అమ్మ దర్శన భాగ్యం కలగాలని కోరుకుంటారు. ఆమెను తాకేందుకు ప్రయత్నం చేస్తారు. అంతే కాకుండా ఆమె చూపు తమ పై పడాలని కోరుకుంటారు, ఆమె ఎదురుగా వస్తుందంటే చాలు అదృష్టంగా భావిస్తారు.

ఇక అరుణా చలం వెళ్లిన ప్రతి ఒక్కరూ గిరి ప్రదక్షిణ చేయకుండా మాత్రం ఉండలేరు. అయితే చాలా మంది ఈ గిరి ప్రదక్షిణ చేసే సమయంలో టోపీ అమ్మ దర్శన భాగ్యం కలగాలని కోరుకుంటారు. ఆమెను తాకేందుకు ప్రయత్నం చేస్తారు. అంతే కాకుండా ఆమె చూపు తమ పై పడాలని కోరుకుంటారు, ఆమె ఎదురుగా వస్తుందంటే చాలు అదృష్టంగా భావిస్తారు. మరి అసలు ఆ టోపీ అమ్మ ఎవరు? ఎందుకు ఆమె దర్శనం కోసం భక్తులు అందరూ ఎదురు చూస్తారో ఇప్పుడు తెలుసుకుందాం. టోపీ అమ్మ అసలు పేరు పళని అమ్మ. ఆమెది కన్యాకుమారి. అయితే ఆమె ఎందుకు అరుణాచలం వచ్చిందో ఎవరికీ తెలియదు కానీ, అరుణా చలం వచ్చి అక్కడే స్థిరపడి, ఎప్పుడూ గిరిప్రదక్షిణ చేస్తూ ఉంటుందంట. దాదాపు 12000సార్లుకు పైగా రోజు 14 కిలోమీటర్లు గిరి ప్రదక్షణ చేయడమే కాకుండా, నిత్యం ఆ శివయ్యను ధ్యానిస్తూ ఉంటుందంట.

మరి అసలు ఆ టోపీ అమ్మ ఎవరు? ఎందుకు ఆమె దర్శనం కోసం భక్తులు అందరూ ఎదురు చూస్తారో ఇప్పుడు తెలుసుకుందాం. టోపీ అమ్మ అసలు పేరు పళని అమ్మ. ఆమెది కన్యాకుమారి. అయితే ఆమె ఎందుకు అరుణాచలం వచ్చిందో ఎవరికీ తెలియదు కానీ, అరుణా చలం వచ్చి అక్కడే స్థిరపడి, ఎప్పుడూ గిరిప్రదక్షిణ చేస్తూ ఉంటుందంట. దాదాపు 12000సార్లుకు పైగా రోజు 14 కిలోమీటర్లు గిరి ప్రదక్షణ చేయడమే కాకుండా, నిత్యం ఆ శివయ్యను ధ్యానిస్తూ ఉంటుందంట. చూడటానికి మురికి బట్టలు, తలపై టోపీ, చెదిరిన జుట్టుతో కనిపించే ఈ టోపీ అమ్మను కొంత మంది మతి స్థిమితం లేని వ్యక్తిగా భావిస్తే మరికొంత మంది మాత్రం, శివయ్య అనుగ్రహం పొందిన అవధూతగా, తపస్సిగా, భావిస్తారు. అందుకే ఆమె తాగిన టీ కప్పు కోసం ఎదురు చూస్తారు. తన దర్శన భాగ్యం కలగాలని కూడా ఎంతగానో ఆరాట పడుతుంటారు.

చూడటానికి మురికి బట్టలు, తలపై టోపీ, చెదిరిన జుట్టుతో కనిపించే ఈ టోపీ అమ్మను కొంత మంది మతి స్థిమితం లేని వ్యక్తిగా భావిస్తే మరికొంత మంది మాత్రం, శివయ్య అనుగ్రహం పొందిన అవధూతగా, తపస్సిగా, భావిస్తారు. అందుకే ఆమె తాగిన టీ కప్పు కోసం ఎదురు చూస్తారు. తన దర్శన భాగ్యం కలగాలని కూడా ఎంతగానో ఆరాట పడుతుంటారు.

అయితే దీనికి కూడా ఒక కారణం ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం, మణిమారన్ అనే వ్యక్తి మూత్రపిండాలలో రాళ్ల సమస్యతో చాలా బాధపడుతుండగా, ఆమె స్పర్శ తనకు తాకడంతో ఆ సమస్య తొలిగిపోయిందని చెప్పడంతో, టోపీ అమ్మకు చాలా గుర్తింపు లభించింది. అంతే కాకుండా తన ఉమ్మి చర్మానికి రాసుకుంటే చర్మ సమస్యలు తగ్గుతాయని అంటుంటారు. అలా మంచి ప్రఖ్యాతి సంపాదించుకున్న ఈ టోపి అమ్మ దర్శన భాగ్యం కలగాలని చాలా మంది అరుణాచలంలో ఎదురుచూస్తుంటారు.


అయితే దీనికి కూడా ఒక కారణం ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం, మణిమారన్ అనే వ్యక్తి మూత్రపిండాలలో రాళ్ల సమస్యతో చాలా బాధపడుతుండగా, ఆమె స్పర్శ తనకు తాకడంతో ఆ సమస్య తొలిగిపోయిందని చెప్పడంతో, టోపీ అమ్మకు చాలా గుర్తింపు లభించింది. అంతే కాకుండా తన ఉమ్మి చర్మానికి రాసుకుంటే చర్మ సమస్యలు తగ్గుతాయని అంటుంటారు. అలా మంచి ప్రఖ్యాతి సంపాదించుకున్న ఈ టోపి అమ్మ దర్శన భాగ్యం కలగాలని చాలా మంది అరుణాచలంలో ఎదురుచూస్తుంటారు.



## 'మునీర్ ప్రకటనలన్నీ డొల్లే'..!


ఆపరేషన్ సిందూర్ వేళ అమెరికా సాయం కోసం పాకిస్థాన్ లాబీయింగ్ యత్నాలు బహిర్గతమయ్యాయి. ఈ విషయం యూఎస్ ఫారిన్ ఏజెంట్స్ రిజిస్ట్రేషన్ యాక్ట్ కింద దాఖలైన ఫైలింగ్స్‌లో వెల్లడైంది. రక్షణ, ఆర్థికశాఖ అధికారులు, జర్నలిస్టులతో పాక్ లాబీ సంస్థలు 60 సార్లకు పైగా భేటీ అయినట్లు పేర్కొంది. కాల్పుల విరమణ కోసం అమెరికా ద్వారా భారత్ ప్రయత్నాలు చేసిందని, ప్రాంతీయ శాంతి కోసం పాక్ ఆ అభ్యర్థనలను అంగీకరించిందని ఆదివారం రావల్పిండిలోని ఆర్మీ జనరల్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆసిమ్ మునీర్ ( అవి డొల్లే అని తాజాగా తేలిపోయింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఉగ్రస్థావరాలను మన సైన్యం నేలమట్టం చేసింది. ఆ సమయంలో వాషింగ్టన్‌లోని కీలక నేతలు, అధికారులతో పాక్ హడావుడిగా చర్చలు జరిపింది. మే 6 అర్ధరాత్రి భారత్ దాడుల ధాటికి కంగుతిన్న పాక్ 30సార్లు వేర్వేరుగా సంప్రదింపులు చేపట్టింది. పాక్ అంబాసిడర్‌కు అమెరికా నేతలతో సమావేశాల కోసం ప్రయత్నాలు చేసింది. ఇక మే 7, 8న తమ ప్రాంతంలో ఉద్రిక్తతలపై చర్చించేందుకు లాబీయింగ్ చేసిందని రికార్డులు వెల్లడించాయి. మే 9న లాబీయింగ్‌ను మరింత పెంచింది. రక్షణ, జాతీయ భద్రతకు చెందిన వ్యక్తులతో 20 నుంచి 25 సార్లు సంప్రదింపులు చేపట్టింది. అమెరికా మీడియాలోని ప్రముఖ జర్నలిస్టులతోనూ పాక్ లాబీ సంస్థలు భేటీ అయ్యాయి. వాషింగ్టన్‌లో భారత్, పాకిస్థాన్ కార్యకలాపాలకు పూర్తి వ్యత్యాసం కనిపించిందని ఆ ఫైలింగ్స్ ద్వారా వెల్లడవుతోంది.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న జగన్



విజయవాడ, : ప్రస్తుతం రాజకీయంగా ఆత్మరక్షణలో పడటమే కాకుండా వరుస తప్పిదాలతో సెల్ఫ్ గోల్స్ వేసుకుంటోంది. అమరావతి రాజధాని అంశం మొదలుకొని తాజా మత మార్పిడి వ్యవహారాల వరకు ప్రతి నిర్ణయం పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు సైతం నాయకత్వ ధోరణి చూసి అయోమయానికి గురవుతున్నారు. రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో వైసీపీ అనుసరించిన తీరు ఆ పార్టీకి తీరని నష్టం చేకూర్చింది. ఒకవైపు వికేంద్రీకరణ అంటూనే, మరోవైపు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ప్రక్రియను అడ్డుకోలేక సభ నుంచి వాకౌట్ చేయడం ద్వారా ఓటమిని అంగీకరించి నట్లయింది. ఈ పరిణామం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ పార్టీ పట్ల నమ్మకాన్ని తగ్గించింది. రాజధాని విషయంలో స్పష్టమైన వైఖరి లేకపోవడం వల్ల అటు ప్రజలు, ఇటు క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి మార్చిన ఉదంతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. హిందూ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే తాపత్రయంతో చేసిన ఈ పని వికటించేలా కనిపిస్తోంది. నిజానికి రాష్ట్రంలో క్రైస్తవ మతంలోకి మారిన వారిని తిరిగి హిందూత్వంలోకి తీసుకురావాలనే డిమాండ్లు ఎక్కువగా ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా, ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే ముస్లింలను మత మార్పిడి అంశంలోకి లాగడం చర్చనీయాంశమైంది. వైసీపీ ఆవిర్భావం నుండి ముస్లింలు ఆ పార్టీకి బలమైన అండగా నిలుస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి నేరుగా ఒక ముస్లిం కుటుంబాన్ని మతం మార్చి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం ఆ వర్గంలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. మైనారిటీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చర్య వల్ల రాబోయే రోజుల్లో ఆ ఓటు బ్యాంకు పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. సొంత పార్టీ నేతలే ఈ వ్యవహారంపై లోలోపల మదనపడుతున్నారు. పార్టీ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పుకోలేక వైసీపీ కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఒక సమస్యను పరిష్కరించబోయి మరో కొత్త సమస్యను సృష్టించుకోవడం నాయకత్వ లోపంగా కనిపిస్తోంది. హిందుత్వ కార్డు వాడాలా లేక మైనారిటీలను కాపాడుకోవాలా అనే సందిగ్ధంలో పార్టీ కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి గందరగోళ పరిస్థితుల వల్ల పార్టీ కేడర్ మానసికంగా కుంగిపోతోంది. రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా ఆచితూచి తీసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం వరుసగా వివాదాస్పద అంశాలను నెత్తిన వేసుకుంటోంది. అమరావతి విషయంలో ప్రజల నాడిని పట్టుకోలేకపోవడం, మతపరమైన అంశాల్లో అనవసర జోక్యం చేసుకోవడం వల్ల పార్టీ పునాదులు కదులుతున్నాయి. తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే రాజకీయంగా కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది.

# డేంజర్ లో డ్యామ్!



కర్నూలు: శ్రీశైలం డ్యామ్‌ను సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (సీడీఎస్ఏ)టీమ్ పరిశీలించింది. శ్రీశైలం జలాశయం వ్యూ పాయింట్ వద్ద అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీశైలం డ్యామ్ గ్యాలరీ, క్రస్ట్ గేట్లను, ప్లంజిపూల్ పరిశీలించారు. ప్లంజ్‌పూల్‌తో ఆనకట్టకు నష్టం లేదని సీడీఎస్ఏ ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. ఎలాంటి అత్యవసరమైన చర్యలు అవసరం లేదని నిపుణుల టీమ్ తమకు తెలిపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. శ్రీశైలం జలాశయానికి ప్లంజ్‌పూల్‌తో ఎలాంటి నష్టం లేదని సీడీఎస్ఏ (సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా రెండు వైపులా గోడలు నిర్మించాలని సూచించారు. చిన్నచిన్న మరమ్మతులు చేసుకుంటూ ప్లంజ్‌పూల్ పనులు చేసుకోవచ్చని సూచించారు. ఢిల్లీ నుంచి వచ్చిన డీకే శర్మ నేతృత్వంలోని సీడీఎస్ఏ టీమ్ శ్రీశైలం జలాశయాన్ని, గ్యాలరీ, క్రస్ట్‌గేట్లను పరిశీలించింది.. మార్పు, చేర్పులతో పాటుగా మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఏపీ ప్రభుత్వానికి ప్రస్తుతం జలాశయం దగ్గర జరుగుతున్న పనులపై నివేదిక అందజేస్తామన్నారు. శ్రీశైలం డ్యామ్ దగ్గర ఏడేళ్ల కాలంలో ప్లంజ్‌పూల్‌లో లోతు పెరగలేదని జల వనరులశాఖ చీఫ్ ఇంజినీరు కబీర్ బాషా తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన టీమ్ జలాశయం దగ్గర ప్రస్తుతానికి ఎలాంటి అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం డ్యామ్ దగ్గర అప్రోచ్ రోడ్డు, షార్ట్ క్రీటింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల కోసం ప్రభుత్వం మొత్తం రూ.30 కోట్లు మంజూరు చేసిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాలకు కీలకం.. సాగు, తాగునీరు అందించడంతో పాటుగా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. డ్యామ్ దగ్గర గేట్లు కింద అప్రాన్ దగ్గర ప్లంజ్‌పూల్ (భారీ గొయ్యి) ఏర్పడింది. గేట్లు ఎత్తి నీళ్లు విడుదల చేసిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు కిందపడటంతో ఇలా పెద్ద గొయ్యి ఏర్పడింది. అలా వెంటనే అధికారులు స్పందించి ఈ ప్లంజ్‌పూల్ విస్తరించకుండా డ్యాం పునాదులకు రక్షణగా ప్రొటెక్టివ్ స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేశారు. 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కొట్టుకుపోయాయి. ఆ తర్వాత చిన్న, చిన్న మరమ్మతులు మాత్రం చేయించారు. ఈ ప్లంజ్ పూల్ విషయంలో ఆందోళన వ్యక్తం కావడంతో ఢిల్లీలోని కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ అధ్యయనం చేసింది.. నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసింది.. వారంతా ప్రాజెక్టును పరిశీలించారు. తాజాగా సీడీఎస్ఈ టీమ్ ప్రాజెక్టును పరిశీలించి పలు కీలక సూచనలు చేసింది.

## ఎండిఆర్-టీబీ చికిత్సలో శస్త్రచికిత్స కీలకం

### వైద్య రంగంలో అధునాతన విధానాలు

### యశోద హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ మంజునాథ్ బాలే

కరీంనగర్: భారతదేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారిన మల్టీడ్రగ్- రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ (ఎండి ఆర్-టీబీ) నివారణలో బహుళ విభాగాల సమన్వయం ఎంతో అవసర మని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బాలే అన్నారు. యశోద హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ?సాధారణ టీబీ మందులకు లొంగని వ్యాధిని ఎండిఆర్-టీబీ గా పరిగణిస్తారని, దీని చికిత్స అత్యంత క్లిష్టమైనదని వివరించారు. డ్రగ్ థెరపీ ఈ వ్యాధి చికిత్సకు పునాది అయినప్పటికీ, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో శస్త్రచికిత్స ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు. ఊపిరితిత్తుల భాగానికి వ్యాధి పరిమితమైనప్పుడు, నిరంతర ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు, ఊపిరితిత్తులు దెబ్బతిన్న సందర్భాల్లో శస్త్రచికిత్సను సిఫార్సు చేస్తామన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి లోబెక్టమీ, సెగ్మెంటెక్టమీ వంటి అధునాతన విధానాలను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యాధి నిర్వహణలో పల్మోనాలజిస్టులు, సర్జన్లు, మైక్రో బయాలజిస్టుల సమన్వయం రోగి ప్రాణాలను కాపాడుతుందని స్పష్టం చేశారు. టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, మందుల వాడకంలో ఎట్టి పరిస్థితుల్లోనూ విరామం ఇవ్వకూడదని ఆయన సూచించారు. అనంతరం కరీంనగర్ కు చెందిన మహిళా కు యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ లో విజయవంతంగా చికిత్స అందించినట్లు తెలిపారు. అనంతరం మహిళా ఆమె తండ్రి యశోద హాస్పిటల్ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎట్టకేలకు తీరిన సిక్కోలు వాసుల కల

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లావాసుల చిరకాల కోరిక నెరవేరింది. శ్రీకాకుళం జిల్లాలోని పలాస ఇచ్ఛాపురం సెక్షన్‌లోని ఏడు రైల్వే స్టేషన్‌లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోని విశాఖపట్నం డివిజన్‌కు మార్చారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. విశాఖప ట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ఒడిశాలోని ఖుర్దా డివిజన్‌లో ఉన్న పలాస-ఇచ్ఛాపురం సెక్షన్ తాజాగా విశాఖ డివిజన్ పరిధిలోకి మార్చేశారు. ఈ మేరకు రైల్వే బోర్డు నిర్ణయం తీసుకో గా..దక్షిణ కోస్తా, తూర్పు కోస్తా జోన్ జనరల్ మేనేజర్లకు ఉత్తర్వులు అందాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కీలక ప్రకటన చేశారు.. ఏడు రైల్వే స్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి వచ్చినట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. 2019లో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించినప్పటి నుంచి తాను ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లానని.. ఎట్టకేలకు ఏడు రైల్వేస్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది శ్రీకాకుళం ప్రజల చిరకాల కోరికని.. మొత్తానికి నెరవేరి నందుకు ఆనందంగా ఉందన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు మార్చిన ఆ 7 రైల్వే స్టేషన్‌లు ఇలా ఉన్నాయి. పలాస, సుమ్మాదేవి, మందస రోడ్, బారువ, సోంపేట, జాడుపూడి, ఇచ్ఛాపురం స్టేషన్లను.. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి రావడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు శ్రీకాకుళం ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నేరడి బ్యారేజి నిర్మాణంకు అనుకూలంగా ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడం.. అందుకు అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశంపై ఈ సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో, కేంద్ర మంత్రుల తో సమస్యను చర్చిస్తూ.. చివరికి పరిష్కారం సాధించుకున్నామన్నారు. నేరడి బ్యారేజి నిర్మాణంతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా మరింత సస్యశ్యా మలం అవుతుందని విశ్వసిస్తున్నానని.. ఈ విజయంలో తోడ్పాటు అందించిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోరాటానికి సరైన కార్యాచరణతో పరిష్కారం దిశగా నడిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి శ్రీకాకుళం రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

అద్దె కార్యాలయం రెడీ: విశాఖ రైల్వే జోన్ పరిధిలో మార్పులు చేసింది. గత కొంతకాలంగా వస్తున్న డిమాండ్లకు అనుగుణంగా నిర్ణయం వెల్లడించింది. శ్రీకాకుళం జిల్లా పలాస- ఇచ్ఛాపురం మధ్య ఏడూ రైల్వే స్టేషన్లను విశాఖ రైల్వే జోన్ లో చేర్చింది. కొత్తగా ఏర్పడిన విశాఖ డివిజన్లో సైతం కలిపింది. ఈ నిర్ణయంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఇచ్ఛాపురం నుంచి పలాస మధ్య ఉన్న 7 రైల్వే స్టేషన్లు ఇకనుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి రానున్నా యి.. మొన్ననే విశాఖ రైల్వే జోన్ తో పాటు విశాఖ డివిజన్ ఏర్పాటు చేసింది రైల్వే శాఖ. ఈస్ట్ కోస్ట్ పరిధిలో ఉన్న చాలా స్టేషనులను విశాఖ జోన్ లో చేర్చింది. కానీ పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోనే ఉంచేసింది. మరోవైపు విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే శాశ్వత భవన నిర్మాణ పనులు కొనసాగు తున్నాయి. మరోవైపు ఓ ప్రైవేటు భవనంలో కార్యాలయానికి సంబం ధించి కార్యకలాపాలు మొదలు పెట్టాలని నిర్ణయించుకుంది రైల్వే శాఖ. విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ను నాలుగు డివిజన్ల తో ఏర్పాటు చేశారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్, విశాఖ డివిజన్లుగా విభజించారు. ఎప్పటినుంచో ఉన్న వాల్తేరు డివిజన్ ను రెండుగా విభజించారు. ఒక భాగాన్ని విశాఖ డివిజన్ గా చేశారు.

# 'వారణాసి' నెక్స్ట్ షెడ్యూల్‌పై హింట్ ఇచ్చిన ప్రియాంక చోప్రా




సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వా రణాసి'పై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం జార్జియాలో కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంటోంది. ఈ యాక్షన్ అడ్వెంచర్ డ్రామాలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. అలాగే ప్రకాష్ రాజ్, ఆర్. మాధవన్ వంటి అగ్ర నటులు ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం సినిమాకు మరింత బలం చేకూరుస్తోంది. ఇటీవల ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ చిత్రం 'ది బ్లఫ్'ను చూసిన మహేష్ బాబు, ఆమె నటనపై ప్రశంసలు కురిపించారు. దీనికి ప్రియాంక "సీ యూ సూన్ ఇన్ అంటార్కిటికా" అంటూ రిప్లై ఇవ్వడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. ఈ కామెంట్‌తో 'వారణాసి' నెక్స్ట్ షెడ్యూల్ అంటార్కిటికాలో జరగనుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. విభిన్నమైన లొకేషన్లు, భారీ విజువల్స్ రాజమౌళి సినిమాల ప్రత్యేకత అన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే జార్జియా అడవుల్లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఇప్పుడు అంటార్కిటికా షెడ్యూల్ ఉంటే, అది భారతీయ సినీ చరిత్రలో అరుదైన ఘట్టంగా నిలిచే అవకాశముంది. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్నారు. కథను ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ అందించగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం సమకూరుస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఈ చిత్రాన్నిఐమ్యాక్స్ అనుభూతిని ఇచ్చేలా రూపొందిస్తున్నారని సమాచారం.'వారణాసి' చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో ఏప్రిల్ 7, 2027న విడుదల చేయాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. రాజమౌళి–మహేష్ బాబు కాంబినేషన్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే జార్జియా షెడ్యూల్ ముగిసిన తర్వాత అంటార్కిటికాలో చిత్రీకరణ ఉంటుందా? అన్న ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. మొత్తానికి 'వారణాసి' ఇండియన్ సినిమా స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లే ప్రాజెక్ట్‌గా మారుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# శర్వానంద్ జోడీగా?




ఇటీవల విడుదలైన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంలో చక్కటి అభినయంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది మాజీ మిస్ ఇండియా మానస వారణాసి. ఈ సినిమా విజయంతో ఈ భామకు తెలుగులో భారీ ఆఫర్లొస్తున్నట్లు వినికిడి. తాజా సమాచారం ప్రకారం శర్వానంద్‌తో కలిసి ఆమె ఓ చిత్రంలో నటించబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. శర్వానంద్ కథానాయకుడిగా శ్రీను వైట్ల దర్శకత్వంలో 'జార్జ్ క్రిష్' పేరుతో ఓ రొమాంటిక్ కామెడీ చిత్రం తెరకెక్కుతున్నది. ఈ సినిమాలో కథానాయికగా మానస వారణాసిని కంఫర్మ్ చేసినట్లు తెలిసింది. ఈ సినిమాలోని కథానాయిక పాత్ర కోసం అనంతిక సనీల్‌కుమార్, రుక్మిణి వసంత్, మమితాబైజు పేర్లు మొన్నటివరకూ వినిపించాయి. చిత్రబృందం చివరకు మానస వారణాసి వైపే మొగ్గుచూపుతున్నట్లు సమాచారం.

# లవ్ - రిలేషన్‌పై మిల్కీ బ్యూటీ సంచలన వ్యాఖ్యలు



నేటి యువతకు ప్రేమ, సంబంధం (రిలేషన్) అంటే ఏంటో తెలియదని హీరోయిన్ తమన్నా అంటున్నారు. విజయ్ వర్మ కు బ్రేకప్ చెప్పినప్పటి నుంచి, సమయం దొరికిన ప్రతిసారి ఇలా ఏదో ఒక లెక్చర్‌ను తమన్నా ఇస్తూనే ఉంది. ఆమె లెక్చర్ వింటుంటే.. ఇందులోనే ఆమె బ్రేకప్‌కి కారణం ఉందా?అని అనిపించేలాఉంటుందంటే, అతిశయోక్తి కానే కాదు. అసలెందుకు విజయ్ వర్మతో బ్రేకప్ అయిందనే విషయం ఇప్పటి వరకు రివీల్ చేయని తమన్నా.. ప్రేమ ఒక్కరికే, ఒక్కరితోనే ఉండాల్సిన అవసరం లేదని, ఎన్నిసార్లైనా ప్రేమలో పడవచ్చంటూ.. సరికొత్త అర్థాన్ని యువతకు తెలియజేస్తోంది. తాజాగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో.. "ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ ఉంటుంది. అది ఒక్కసారి మాత్రమే కాదు.. పలుమార్లు పుడుతుంది. అదే నిజమైన ప్రేమ. నేటితరం యువతకు లవ్, రిలేషన్ అంటే ఏంటో తెలియదు. మరికొందరు గందరగోళానికి గురవుతుంటారు. ఒక వ్యక్తినినిజంగా ప్రేమించాలని భావిస్తే..వారికిపూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. మన భావాలను బలవంతంగా రుద్దడం ద్వారా ప్రేమను నిరూపించుకోలేరు. ప్రేమ అనేదిఒకే ఒకసారి అనుభవంగాఉండాల్సిన పనిలేదు. అది జీవితంలోఅనేకసార్లు జరగాల్సిన ప్రేరణ.అది బహిరంగంగా హావభావాల ద్వారా వ్యక్తపరిచేదికాదు. భావోద్వేగపరంగా అంతర్లీనంగా పుడుతుంది" అని పేర్కొన్నారు. ఆమె మాటలు చూస్తుంటే.. ప్రేమ విషయంలో ఆమె స్వేచ్ఛను కోరుకుంటుందనే విషయం అర్థమవుతోంది. ఈ స్వేచ్ఛ కారణంగానే విజయ్ వర్మకు ఆమె బ్రేకప్ చెప్పిందా? అసలు పెళ్లి వరకు వెళ్లిన ఈ జంట.. సడెన్‌గా విడిపో వడానికి కారణం ఏమై ఉంటుంది? తమన్నాని విజయ్ వర్మ అనుమా నించాడా? లేక మరేదైనా కారణం ఉందా? అనేది మాత్రం తెలియాల్సి ఉంది. పైన ఆమె చెబుతున్న మాటలను చూస్తుంటే.. కచ్చితంగా ఏదో మెసేజ్ అయితే తమన్నా ఇస్తుందని మాత్రం అనిపిస్తోంది.

# మెగాస్టార్ ని కలిసిన రేణు దేశాయ్..




నటి రేణు దేశాయ్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి విడాకులు ఇచ్చాకా ఆమె ఇంటికే పరిమితమయ్యింది. ఇద్దరు పిల్లలను చదివిస్తూ అప్పుడప్పుడు బయట కనిపించేది. కొన్నేళ్ళ క్రితం నుంచి రేణు సినిమాలకు రీఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం రేణు యాడ్స్, కొన్ని సినిమాలు చేస్తూ.. ఇంకోపక్క మూగజీవాల కోసం ఎన్జీవో నడుపుతూ వాటికోసం పోరాడుతోంది. తాజాగా రేణు దేశాయ్.. మాలీవుడ్ మెగాస్టార్ అయిన మమ్ముట్టిని కలిసింది.ఆయనను కలవడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె సోషల్ మీడియా ద్వారా తెలిపింది. ఇది తన క్రేజీ మూమెంట్ అని, మమ్ముట్టిని కలవడం తన డ్రీమ్ అని చెప్పింది.' నాకు ఇది ఒక పిచ్చెక్కిన అభిమాన క్షణం... మమ్ముట్టి సార్‌ను కలవడం, ఆయనతో కొంత సమయం గడపడం నా జీవితంలో చేయాలను కున్న పనుల జాబితాలో ఒకటి, అది ఎట్టకేలకు నిజమైంది. ఒక వీరాభిమానిగా నా హృదయం, ఆత్మ ఆనందంతో ఉప్పొంగిపోతు న్నాయి.

నేను ఇప్పటివరకు కలిసిన వారిలో ఆయన అత్యంత ప్రతిభావం తుడు, వినయశీలి, తెలివైనవాడు మరియు దయగల వ్యక్తి' అంటూ ప్రశంసలు కురిపించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

# సల్మాన్‌కు జోడీగా నయనతార




దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'ఎన్‌బికె 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదలకానుంది.

# వన్స్‌మోర్.. అల్లు అర్జున్‌తో 'బుట్టబొమ్మ' రొమాన్స్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం రాకా సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. AA23గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట. పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం AA23 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తోన్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. గతేడాది రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది. విజయ్‌తో నటించిన జయనాయగన్ విడుదలకు రెడీ అవుతోంది. తెలుగులో దుల్కర్ సల్మాన్ DQ41లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు తమిళంలో నటిస్తోన్న కాంచన 4 చిత్రీకరణ దశలో ఉంది.

# హీరోలకే అంత ప్రాధాన్యత ఎందుకు



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ తాజాగా అంతర్జాతీయ వేదికైన కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. భారతీయ చిత్ర పరిశ్రమలో కొనసాగుతున్న పురుషాధిక్యత గురించి ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. కాన్స్ వేదికపై మాట్లాడిన ఆలియా భట్.. భారతీయ సినిమాల్లో చాలా కథలు ఇప్పటికీ హీరోల చుట్టూనే తిరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. దాదాపు 75 శాతం సినిమాల్లో కథ కంటే హీరోకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. "సినిమాలో హీరో ఉన్నాడా లేదా అనే దానికంటే, కథ బలంగా ఉందా అనే విషయానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి" అంటూ ఆమె అభిప్రాయపడ్డారు. ఆలియా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు ఆమె ధైర్యంగా నిజం మాట్లాడిందని ప్రశంసిస్తుండగా, మరికొందరు మాత్రం తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా హాలీవుడ్‌ను పొగిడే క్రమంలో భారతీయ సినిమాను తక్కువ చేసి మాట్లాడారంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. అలాగే, ఆమె వ్యక్తిగత జీవితాన్ని కూడా ఈ వివాదంలోకి లాగుతున్నారు. ఆమె భర్త రణబీర్ కపూర్ నటించిన యానిమల్ వంటి సినిమాలు తీవ్ర పురుషాధిక్యతతో నిండిపోయి ఉన్నాయని, అలాంటి చిత్రాలపై ఆలియా ఎందుకు స్పందించలేదని ప్రశ్నిస్తున్నారు. ఇండస్ట్రీలో మార్పు కావాలని చెబుతున్నవారు ముందుగా తమ ఇంటి నుంచే ప్రారంభించాలి అంటూ కొందరు కౌంటర్లు ఇస్తున్నారు. అయితే మరోవైపు, ఆలియా చెప్పిన విషయాల్లో వాస్తవం ఉందని పలువురు సినీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. హీరోల పారితోషికాలు, ప్రాధాన్యత, ప్రమోషన్లు అన్నీ కూడా ఇప్పటికీ హీరోలకే అనుకూలంగా ఉంటున్నాయని, హీరోయిన్లకు సరైన గుర్తింపు దక్కడం లేదని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా కృతి సనన్, కంగనా రనౌత్, తాప్సీ వంటి నటీమణులు ఇండస్ట్రీలో ఉన్న వివక్షపై బహిరంగంగా మాట్లాడారు. హీరోలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తూ, హీరోయిన్లను ద్వితీయ స్థానంలో ఉంచుతున్నారంటూ పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పుడీ నేపథ్యంలో మరోసారి ఇండియన్ సినిమాలో మార్పు ఎప్పుడు వస్తుంది? కథలే అసలు హీరోలుగా నిలిచే రోజులు ఎప్పుడు వస్తాయి? అనే ప్రశ్న సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com